సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందు

ఉపముఖ్యమంత్రి ఎస్ బి. అంజాద్ భాష

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : రంజాన్ పవిత్ర మాసం లో ఇఫ్తార్ విందు హిందూ ముస్లింల మధ్య సోదరభావాన్ని పెంపొందిస్తాయని, సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్ విందు..అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, యస్ బి. అంజాద్ భాష పేర్కొన్నారు. కడప నగరంలోని బీడీ కాలనీ మక్కా మసీదు నందు మసీదు కమిటీ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి యస్ బి. అంజాద్ భాష మాట్లాడుతూ 30 రోజులపాటు ముస్లింలు -7లో

విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం 29, మార్చి 2024 | 8 పేజీలు

ప్రత్యేక కేటగిరీ ఓటర్లకు..

సదుపాయాలను సిద్ధం చేయాలి

ఏప్రిల్ 5వ తేదీ లోపు పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

రిటర్నింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : సాధారణ ఎన్నికల ఓటింగ్ సమయంలో.. ప్రత్యేక కేటగిరీకి చెందిన దివ్యంగులు, సీనియర్ సిటీజన్లు, ట్రాన్స్ జండర్ ఓటర్లకు అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో.. జేసి గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో సాధారణ ఎన్నికల సన్నద్ధతపై.. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ.. జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ ను పకడ్బందీగా అమలు చేయాలని, ఎక్కడా ఎంసిసి ఉల్లంఘన జరగకుండా చూడాల న్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 2035 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సమయంలో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏప్రిల్ 5వ తేదీ లోపు అన్నిరకాల ఏర్పాట్లను సంబంధిత ఏఆర్వోల ద్వారా సిద్ధం చేసుకోవా లన్నారు. ముఖ్యంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద టాయిలెట్లు, తాగునీరు, ట్రాన్స్పోర్టేషన్, షామి యానాలు, పార్కింగ్ ప్లేస్, ఫస్ట్ ఎయిడ్ బాక్సులు, సూచిక బోర్డులను ఖచ్చితంగా ఏర్పాటు చేయాలన్నారు.ప్రత్యేకించి.. దివ్యంగులు, సీనియర్ సిటీజన్లు, ట్రాన్స్ జెండర్ ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రౌండ్ ఫ్లోర్ ప్రధాన్యతతో పోలింగ్ బూత్ లను ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద.. కొన్ని కుర్చీలు, వీల్ చైర్లు, హాండ్ హోల్డ్ వాకింగ్ ర్యాంపుల సదుపాయాల కల్పనతో పాటు.. ఎన్జీవో సంఘాల నుండి స్వచ్ఛంద సేవా కార్యకర్తలు, ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., స్కౌట్ గైడ్ ల సేవలను సద్వినియోగం చేసుకోవాల న్నారు. హోమ్ ఓటింగ్ కు సంబంధించి.. మంచానికి పరిమితమైన, 85 ఏళ్లు దాటిన వారి డేటాను మరియు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని విభిన్న ప్రతిభావంతులైన ఓటర్ల డేటా సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అంతేకాకుండాఓటింగ్ శాతం పెంచడంపై ఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

ఎన్నికల నియమావళి పగడ్బందీగా..

అమలు చేయాలి

అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ ఎంసిసి నిబంధనలు తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్తి కిషోర్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, తహసిల్దార్ లు, ఎంపీడీవోలతో ఎం సి సి నిబంధనలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ తదితర ప్రచార కార్యక్రమాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కుల, మత, ప్రాంతీయపరమైన విద్వేషాలు చేయడం, రెచ్చగొట్టేలా రాజకీయనేతలు ప్రవర్తించడం, మసీదులు, చర్చిలు, దేవాలయాలు, ఇతర ప్రార్థన స్థలాల్లో ఎన్నికల ప్రచారం చేయడం, వంటివి చేయకూడదన్నారు. అనుమతి లేకుండా బ్యానర్లు కట్టడం,లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయడం, డబ్బులు పంపిణీ చేయడం, గోడలపై నినాదాలు రాయడం, పోస్టర్లు అతికించడం, వంటివి నిషిద్ధమన్నారు. వెహికల్ పరిమిషన్ తీసుకున్నవారు -7లో

కార్యకర్తలే టీడీపీకి కంచుకోట

నేడు తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర -రాజంపేట: కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి కంచు కోట అని చెప్పడంలో సందేహం లేదు.తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర. ఇది కేవలం అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదు. తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికింది. నాలుగు గోడల మధ్యకే పరిమితం అయిన రాజకీయం తెలుగుదేశం ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటకు చేరింది. మదారాసీ పరదాల మాటున మగ్గిపోతున్న తెలుగుజాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ వెలుగును ప్రసాదించారు. చంద్రబాబు హయాంలో ఆ వెలుగు విశ్వవ్యాప్తం అయింది. నారా లోకేష్ ఆ వెలుగు మసకబారకుండా మరింతగా వన్నె తెస్తున్నారు. దేశంలోనే తెలుగుదేశం పార్టీ కి ఒక ప్రత్యేకత వున్నది. దేశ రాజకీయ యవనికపై దశాబ్దాలుగా ప్రస్థానం సాగిస్తున్న అతికొద్ది ప్రాంతీయ పార్టీలలో తెలుగుదేశం ముందువరుసలో వుంది. వర్తమాన రాజకీయాలలో తెలుగుదేశం పార్టీకి ఎదురైనన్ని సవాళ్లు మరే ఇతర పార్టీకి ఎదురుకాలేదు. ఎన్నో సవాళ్లు, ప్రతికూల పరిస్థితులకు తట్టుకొని మనుగడ సాగించడం తెలుగుదేశం పార్టీకే చెల్లింది. అందుకు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వేసిన పునాది, చంద్రబాబు దానిని పటిష్టం చేసిన వైనం అందుకు ప్రధాన కారణం. తెలుగునేలపై అతిపెద్ద సైన్యం తెలుగుదేశం పార్టీ స్వంతం.42 ఏళ్ల తర్వాత కూడా తెలుగునాట 40 శాతం ఓటింగ్ కలిగి వుండటం సాధారణ విషయం కాదు. 2019 ఎన్నికలలో అతితక్కువ స్థానాలకు పరిమితం అయినప్పటికీ టిడిపికి 40 శాతం ఓట్లు రావటం గమనార్హం. టిడిపి ఆవిర్భావం నుంచి జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ తోనే రాజకీయ పోరాటం జరిపింది. ఆ పార్టీని కూకటివేళ్లతో పెకలించి 1983 వ సంవత్సరంలో ఎన్టీఆర్ తెలుగుజాతి సత్తాను ప్రపంచానికి చాటారు. కేవలం అధికారం చేపట్టడమే గాక, తెలుగుజాతి గౌరవాన్ని, ప్రతిష్టను పెంపొందించడం, తెలుగు ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడం, పేద, బడుగు, బలహీన వర్గాలలో జీవనరేఖలు వికసింప చేయటం వంటి అంశాలు రాష్ట్ర చరిత్రలో టిడిపికి చెరగని ముద్ర వేశాయి.టిడిపి మూల సిద్ధాంతం లోనే సామాజిక న్యాయం ఇమిడి ఉన్నది. ఎన్టీఆర్ తొలి కేబినెట్ ను పరిశీలిస్తే సామాజిక న్యాయం ఏ స్థాయిలో అమలైంది అవగతమవుతుంది. అత్యంత కీలకమైన శాఖలను ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు కేటాయించారు. నేటికీ సామాజిక న్యాయం నూరుశాతం అమలవుతున్నది ఒక్క తెలుగుదేశం పార్టీలోనే అంటే అతిశయోక్తి కాదు. దేశంలో మరే ప్రాంతీయ పార్టీకి లేని విధంగా అత్యున్నత స్థాయిలో విధాన నిర్ణాయక మండలి (పోలిట్ బ్యూరో) ఒక్క టిడిపికి మాత్రమే వుంది. ఆ మండలిలో సభ్యుల సామాజిక వర్గాలను పరిశీలిస్తే టిడిపిలో అసలైన సామాజిక న్యాయం అమలవుతున్న విషయం స్పష్టమవుతుంది. టిడిపి హయాంలో -7లో

మెరుగైన సర్జరీ చేయడమే లక్ష్యం

ఎండి డాక్టర్ సోమశేఖర్

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : రోగులకు మెరు గైన వైద్య సేవ లు అందించి అన్ని రకాల సర్జరీలు చేయడం జరుగు తుందని భుదవ్ ప్లాస్టిక్ అండ్ కాస్మెటిక్ సర్జరీ క్లినిక్ హాస్పిటల్ ఎండి డాక్టర్ సోమశేఖర్ ఎస్ అన్నారు. గురువారం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా స్పెన్సర్ పక్కన ఉన్న భుదవ్ క్లినిక్ హాస్పిటల్‌ను ఆయన కుమారుడు శ్రీభుదవ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమశేఖర్ ఎస్ విలేకరుల తో మాట్లాడుతూ నర్సింగ్ సర్జరీ, కాస్మెటిక్ సర్జరీ, ప్లాస్టిక్ సర్జరీ చేయడమే కాకుండా కాలిన గాయాలకు మెరుగైన చికిత్స చేయడం జరుగుతుందని చెప్పారు. హాస్పిటల్‌లో కేవీ, వెంటిలేటర్ సర్వీస్ ఉందని చెప్పారు. డయాబెటిస్ రోగులకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని చెప్పారు. మైక్రోస్కోప్ ద్వారా హెయిర్ కట్ చేసి సర్జరీ చేస్తామన్నారు. సర్జరీ ద్వారా హెయిర్ ట్రాన్స్ ప్లాంటేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు బాడీలో జరిగే ఇంజూరీస్‌కు కూడా మెరుగైన చికిత్స చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమ శేఖర్ ఎస్ సతీమణి డాక్టర్ శిరీషా, అవ్వారు వెంకట సుబ్బయ్య, ఆమంచి శ్రీనివాసులు, బొడిచెర్ల శ్రీనివాసులు, ఆమంచి విమలా దేవి, మేనేజర్ కేశవ పాల్గొన్నారు.

ఘనంగా పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో గురువారం పుట్టపర్తి నారాయణా చార్యులు జయంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పుట్టపర్తి నారాయణాచార్యుల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం విద్యార్థులు పుట్టపర్తి నారాయణాచార్యులు జీవిత చరిత్ర గురించి క్లుప్తంగా వారి ప్రసంగంలో వివరించారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ మాట్లాడుతూ పుట్టపర్తి నారాయణ చార్యులు 14 భాషలు నేర్చుకొని బహుభాషా కోవిదుడిగా సరస్వతీ పుత్రుడిగా పేరుగాంచారన్నారు. 14 ఏళ్ళ వయస్సులోనే పద్యకావ్యాన్ని రాశా రని, హృషికేష్ లో అయన ప్రతిభకు ముగ్ధుడైన శివానంద సరస్వతి ఆయనకు సరస్వతీపుత్ర బిరుదునిచ్చి సత్కరించారని తెలిపారు. కార్యక్రమంలో పుట్టపర్తి నారాయణ చార్యులు జీవితచరిత్ర గురించి సవివరంగా వివరించారు. కార్యక్రమంలో స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్, అధ్యాపకులు డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, ఎన్. వి. సుబ్బారెడ్డి, కళాశాల విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వెంకట సుబ్బయ్య సేవలు మరువలేనివి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఉన్నటువంటి ఆనంద నిరాశయుల వసతి గృహం నందు దివంగత ఎమ్మెల్యే డాక్టర్ వెంకట సుబ్బయ్య మూడవ వర్ధంతి పురస్కరించుకొని ముందుగా దివంగత ఎమ్మెల్యే డాక్టర్ వెంకట సుబ్బయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఉన్న అనాథ వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, రుచికరమైన భోజనం ఏర్పాటు చేయడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచితనానికి మారుపేరుగా నిలిచి బద్వేల్ నియోజకవర్గం లో ప్రజల ఆధార అభిమానాలను పొందిన దివంగత డాక్టర్ వెంకటసుబ్బయ్య సేవలు నేటికీ మరువలేనివని మున్సిపల్ అధ్యక్షుడు సుందర్ రామిరెడ్డి, గిద్దలూరు పరిశీలకుడు బంగారు సేన య్య, డాక్టర్ శ్రీను, మున్సిపల్ కన్వీనర్ ఈగ యధారెడ్డి కొనియాడా రు. ఈ కార్యక్రమంలోఎస్సీ ఎస్టీ మానిటరింగ్ నెంబర్ నారాయణ, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చెన్నకృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, పెంచలయ్య,హరి, మునయ్య పాల్గొన్నారు.

ప్రజలు వ్యవస్థలో, విధానాల్లో మార్పు కోరుకుంటున్నారు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించ బోతుందని, నియోజక వర్గంలో ప్రజలు ఆధారణ చూస్తుంటే మనవిజయం కూడా ఖాయమని, వైసీపీ ప్రభుత్వ పాలనలో ఏపీ ప్రజలు కష్టాలు పడ్డారని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అక్బర్ అన్నారు. ఈ సందర్భంగా మన్సూర్ అక్బర్ కడప తన కార్యాలయ ములో మాట్లాడుతూ వ్యవస్థలో, విధా నాల్లో మార్పు ను ఏపీ ప్రజలు స్పష్టంగా కోరుకుం టున్నారన్నారు. మన యువత భావితకు కావాల్సిన నమ్మకం, బరోసా ఈ జగన్ మోహన్ రెడ్డి ఈ జన్మకు ఇవ్వలేదని యువత నమ్ముతున్నారన్నారు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి అప్పులపాలు చేయడం వలన ఒకటవ తారీఖున ఉద్యోగులకు జీతాలు, పెన్షన్ లు అందడం లేదని తెలుగుదేశం ప్రభుత్వం అధికారము లోకి వస్తేనే సకాలంలో ఉద్యోగులకు జీతాలు, పెన్షన్ అందుతాయన్నా రు. టీడీపీ, జనసేన, బీజేపీ చేతులు కలిపింది వ్యక్తి ప్రయోజ నాలకు కాదని దివాళా తీసిన రాష్ట్రానికి జవసత్వా లు అందించాలనే లక్ష్యం తో మూడు పార్టీలు జత కట్టాయన్నారు. ఆర్థిక అవరో దాలు ఉన్నప్పటికీ విభజన 2014 ఎన్నికల్లో గెలిచిన తరువాత ప్రత్యేక దృష్టి పెట్టి ఐదు సంవత్సరాలలో టీడీపీ సాగునీటి రంగానికి 68 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. నీటి నిల్వ ఉంటేనే ఏ ప్రాంతాని కైనా పరిశ్రమలు వచ్చి అభివృద్ధి చెందుతాయన్నారు. టీడీపీ అధికారంతో 20 లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఆర్గనై జింగ్ సెక్రెటరీ షేక్ మంజూరు అహమ్మద్, నాయ కులు రూపన గుడి హుస్సేన్, షరీఫ్ పాల్గొన్నారు.

రాజంపేట అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

బత్యాలకు టికెట్ కేటాయించాలని గంగమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట నియోజక వర్గ అభి వృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవు తుందని మన్నూరు గ్రామ ప్రజలు తమ అభిప్రా యాలను వ్యక్తం చేశారు. గురు వారం మండల కేంద్రంలోని మన్నూరులో వెలసిన గంగమ్మ తల్లి ఆలయం వద్ద రాజంపేట టిడిపి అభ్యర్థిగా బత్యాల చంగల్ రాయుడు పేరును ప్రకటించాలని అనుముల గుండం మనోహర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసి అమ్మవారిని కోరుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట నుండి బత్యాలకు టికెట్ కేటాయిస్తే అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించుకుం టామని మన్నూరు ప్రజలు అభిప్రా యాలు వ్యక్తం చేశా రు. అనంతరం గ్రామ ప్రజలు ఆలయం వద్ద జై బి సి ఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, టిడిపి నాయకులు సూకల రమేష్ బాబు, లింగాల శ్రీనివా సులు, బీసీ రాష్ట్ర నాయకులు ఈడి మడకల కుమార్, నారామని, సుబ్బరాయుడు, నాగరాజు, మిరియాల చెంగమ్మ, రవి, గణేష్, అనమలగుండం లక్ష్మయ్య, సుధాకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కష్టాల కడలిలో నువ్వుల రైతులు

విశాలాంధ్ర-వేంపల్లె: కష్టించే అన్నదాతకు ప్రకృతి వైపరీత్యాలు ఏదో రూపంలో వెంటాడుతూనే ఉన్నాయి. సాగు చేసిన పంట సక్రమంగా ఇళ్లు చేరుతుందన్న నమ్మకం రైతుల్లో సన్నగిల్లింది. చేతులు కష్టం మాత్రమే మిగులు తోంది. ఈ క్రమంలో ఈ దఫా నువ్వులపై అన్న దాతల ఆశలు అడియాశల య్యాయి. తెగుళ్లు వెంటాడిన నేపథ్యంలో దిగుబడి కూడా గణనీయంగా తగ్గింది. ప్రతి ఏటా వేసవి సమయంలో ఉష్ణమండలపు పంటగా నూగు సాగు చేయడం రైతులకు పరిపాటి. ఈ క్రమంలో పులివెందుల నియోజకవర్గ పరిధిలో రైతులు పంట వేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కృష్ణా జలాలు అందుబాటులో ఉన్న కారణంగా ఈ దఫా ముందస్తుగా నువ్వు సాగు చేశామన్నారు. పలు రకాల కంపెనీ విత్తనాలతో సాగు చేపట్టనట్లు తెలిపా రు. సుమారు 5 నుంచి 7 తడుల నీరందించాల్సి ఉంది. 80 నుంచి 90రోజుల వ్యవధిలో నువ్వులు ఇళ్లు చేరుతాయన్నారు. పైరు మధ్యస్థితికి వచ్చేంత వరకు బాగా ఉందన్నారు. పంట చివరి దశలో బంక తెగులు, రసంపీల్చే పురుగు ఆశించాయన్నారు. సస్యరక్షణ చర్యలు చేపట్టిన తెగుళ్లు అదుపులోకి రాలేద న్నారు. అన్ని అనుకూలిస్తే ఎకరాకు 7 నుంచి 10క్వింటాళ్ల నువ్వులు వస్తాయన్నారు. తెగుళ్ల కారణంగా ప్రస్తుతం 2 నుంచి 3 క్వింటాళ్ల నువ్వులు మాత్రమే దక్కుతున్నట్లు వారు వెల్లడించారు. పంటకు వెచ్చించిన ఖర్చులు బేరీజు వేసుకుంటే ప్రస్తుతం చేతికందిన దిగుబడి ఏ మాత్రం గిట్టుబాటు కాలేదన్నారు. ప్రస్తుతం నువ్వుల ధర క్వింటా రూ.15వేలు పలుకుతున్నట్లు రైతులు వెల్లడించారు. ధర ఆశాజనకంగా ఉన్నప్పటికీ దిగుబడి పూర్తిస్థాయిలో లేనందున నష్టాలే వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన నువ్వుల రైతుకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

స్మశాన స్థల వివాదం పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర - బద్వేలు : మం డల పరిధిలోని చింతలచెరువు గ్రామ రెవెన్యూ పొలంలో గతంలో అధికారులు స్మశాన వాటికకు శ్రీనివాసపురం శివ రామ నగర్ గ్రామాలకు 0.53 సెంట్లు స్థలం ప్రభు త్వం కేటాయించిందని దానిని అప్పటినుండి రెండు గ్రామాల ప్రజలు స్మశాన వాటిక గా ఉపయోగించు కుంటు న్నారు. కానీ ఇటీవల ఒక సమాధి నిర్మాణ విషయం లో రెండు గ్రామాల మధ్య వివాదాలు మన స్పర్థలు వచ్చినాయని అందువలన రెండు గ్రామాల మధ్య స్మశాన వాటికను విభజించి స్మశాన సమస్యను పరిష్కరించాలని తాసిల్దార్ కు శ్రీనివాస పురం గ్రామస్తులువినతి పత్రం సమర్పించారు.

ఓటుపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎస్కెఆర్ అండ్ ఎస్కెఆర్ మహిళా కళాశాల ఆవర ణంలో పొలిటికల్ సైన్స్ విభాగం వారు నిర్వహించినటువంటి ఓటర్ అవగాహన సదస్సు కార్యక్రమంలో కడప నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రం డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు నగరపాల క సంస్థ సిబ్బంది మరియు కళాశాల యాజ మాన్యం ప్రిన్సిపల్ సలీం భాషా పొలిటికల్ సైన్స్ విభాగ అధిపతి వీరభద్రయ్య, హరి ప్రసాద్ రెడ్డి మరియు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అంజన్న రాబడి రూ.10లక్షలు

విశాలాంధ్ర-వేంపల్లె: చక్రాయపేట మండ లం గండిక్షేత్రంలో వెలసిన వీరాంజనే యస్వామి రాబడి రూ.10లక్షలు వచ్చినట్లు ఈవో ముకుందరెడ్డి తెలిపారు. స్థానిక గండిక్షేత్రంలో గురువారం హుండీని లెక్కిం చారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ హుండీ లెక్కింపులో 52 రోజులకు గాను 9,89,197 రూపాయలు, అన్నదానము హుండీ ద్వారా 11,619 రూపాయలు కలిపి మొత్తం 10,00,816 రూపాయలు ఆదా యం వచ్చిందన్నారు. కార్యక్రమంలో చైర్మెన్ కావలి క్రిష్ణ తేజ, పాలక మండలి సభ్యులు, దేవదాయ శాఖ సూపర్వైజర్ ప్రసాద రావు, ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వా మి, రాజా స్వామి, ఏపీజీబీ మేనేజర్ అశోక్ కుమార్, బ్యాంక్ సిబ్బంది, కార్యాలయ , కళ్యాణ కట్ట సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ పట్టణం లోని శ్రీ కన్యకా పరమేశ్వరి బాలుర ఉన్నత పాఠశాల అవరణ నందు1983-84 బ్యాచ్ కు చెందిన ఫ్రెండ్స్ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో మంచినీరు మజ్జిగ చలివేంద్రాల ను ప్రారంభం చేసిన అనంతరం మధ్యాహ్నం సంగటి పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ సేవా సంఘం అధ్యక్షుడు లాయం యోగయ్య, ప్రధాన కార్యదర్శి గంగసాని సాంబశివరెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవగా ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తూ 140 మంది సభ్యుల తోటి ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని సమాజంలో ఎన్నో సేవా కార్యక్ర మాలలో పాల్గొంటూ ఆదర్శంగా నిలుస్తున్న ఫ్రెండ్స్ సేవా సంఘం ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణ ప్రజలకు మరియు పాదాచారులకు పెరుగుతున్న ఉష్ణోగ్రతను వేడిని దృష్టిలో పెట్టుకొని చల్లని త్రాగునీరు, స్వచ్ఛమైన మజ్జిగను మరియు సంగటి ని అందు బాటులో ఉంచి పంపిణీ చేసే కార్యక్రమానికి నాంది పలికి రానున్న రెండు నెలల పాటు ఈ కార్యక్రమం ఉంటుందని ఫ్రెండ్స్ సేవా సంఘం సభ్యులు తెలిపారు.

ఉద్యమాలతో పుట్టిన పార్టీ వైసీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఎన్నో ఉద్యమాలతో వైయస్సార్ సిపి స్థాపించడం జరిగిందని వైఎస్సార్ సీపీ కడప జిల్లా అధ్యక్షులు మేయర్ సురేష్ బాబు అన్నారు. గురువారం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ టియుసి ఆవిర్భావ దినోత్సవంగా జాషువా నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా నాయకులు వైయస్ రాజశేఖర్‌రెడ్డి మరణాంతరం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు అమలు చేయకపోవడంతో పార్టీ నుండి బయటికి వచ్చి సొంతంగా పార్టీ స్థాపించి 14 సంవత్సరాలు అవుతుందని తెలిపారు. కార్మికులకు న్యాయం జరగాలని ఉద్దేశంతో 13 సంవత్సరాల క్రితం వైయస్సార్ టియుసి స్థాపించడం జరిగిందన్నారు. కార్మికులకు ఎటువంటి సభ్యత్వం లేకుండా కార్మికుల పక్షాన నిలబడి పోరాడే పార్టీ వైయస్సార్ టియుసి అన్నారు. అంగన్వాడీ టీచర్లకు, చేనేత కార్మికులకు, నాయి బ్రాహ్మణులకు, రజకులకు, టెంపో ఆటో కార్మికులకు పదివేల రూపాయలు అందించనున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్మికులకు అండగా నిలబడేది వైయస్సార్ టియుసి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, సంపత్ కుమార్, డాక్టర్ శివ నాయక్, అంజి, స్వర్ణ లక్ష్మీనారాయణ,సిహెచ్. సునీల్, సునీత రెడ్డి, చైతన్య, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం సభ విజయవంతం:ఎమ్మెల్యే రాచమల్లు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హాజరైన మేమంతా సిద్ధం సభకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై విజయ వంతం చేశారని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి పేర్కొ న్నారు. గురువారం వైఎంఆర్ కాలనీలోని పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డుతూ సభ విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. సభకు హాజరైన అశేష జనమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకం అని అన్నారు. ఈ సభకు ఎలాంటి ఆటంకం కలగకుండా, ఎన్నికల కోడ్‌కు అనుగుణంగా ఏర్పాటుచేశామని అ న్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాల మేలును ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజలకు క్లుప్తంగా వివరించారని తెలిపారు. ఒకవైపు నీతిమాలిన రాజకీయాలు చేస్తున్న చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలుచేకపోవడంపై మోసం చేసిన వైనాన్ని ప్రజలకు గుర్తు చేశారని అన్నారు. ప్రతి పేదకుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించిన వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజల కు వివరించగంలో జగన్ విజయవంతం అయ్యారని తెలిపారు.

విద్యాశాఖకు అభినందనలు: ఎస్టీయు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లాలో పదవ తరగతి పరీక్షలను ఏ సమస్యలు లేకుండా దిగ్విజయంగా పూర్తి చేసినందున కడప జిల్లా డి.ఈ.ఓ ఎం. అనురాధని ఎస్.టి.యు- కడప జిల్లా శాఖ అభినందించడం జరిగింది. గురువారం కడప డి ఈ ఓ కార్యాలయం నందు రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి గార్లతో కలిసి కడప జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇలియాస్ భాష, సంగమేశ్వర్ రెడ్డి, డి.ఈ.ఓ యమ్. అనురాధని ఏ సమస్యలు లేకుండా ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు నిర్వహించినందుకు ఆమెను మరియు జిల్లా విద్యాశాఖను అభినందించారు. అలాగే ఏప్రిల్ ఒకటో తేదీ నుండి నిర్వహించబోవు ఎస్.ఎస్.సి స్పాట్ వాల్యూషన్‌కు సంబంధించి ఉపాధ్యాయులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని మండే ఎండల దృష్టిలో పెట్టుకుని చల్లని నీరు, మజ్జిగ, ఫ్యాన్లు వీలైతే కూలర్లు స్పాట్ వేల్యూషన్ సెంటర్లో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడే వారికి, న్యూరో సర్జరీ, ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకున్న వారికి, చంటి బిడ్డల తల్లులకు, నూతనంగా పదోన్నతి పొందిన వారికి స్పాట్ వాల్యూషన్ నుంచి మినహాయింపు కల్పించాలని కోరడం జరిగింది. ఈ ప్రాతినిధ్యం మీద డీఈవో సానుకూలంగా స్పందిస్తూ ఏ సమస్యలు లేకుండా ఎవరికి ఇబ్బందులు ఏర్పడకుండా తగిన సౌకర్యాలు కల్పిస్తూ మూల్యాంకనం కార్యక్రమాన్ని నిర్వహిస్తా మని రాష్ట్రోపాధ్యాయ సంఘానికి డిఇఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యా య ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డి, రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘు నాథరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.సురేష్ బాబు, కంభం బాల గంగిరెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఎస్.ఎం.డి ఇలియాస్ భాష, ఎన్.సంగ మేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ జి.చెన్న కేశవరెడ్డి, హౌజ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు సీ.విశ్వనాథరెడ్డి, జిల్లా ఆర్థిక కార్యదర్శి జి.రామమోహన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాజేంద్ర పాల్గొన్నారు.

తాత్కాలిక సర్పంచ్‌గా యత్తపు సుదర్శన్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని సోమిరెడ్డిపల్లె పంచాయతీ సర్పంచ్‌గా ఉన్న సోమిరెడ్డిపల్లె రామయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన స్థానానికి ఉప సర్పంచ్‌గా ఉన్న యత్తపు సుదర్శన్ రెడ్డిని సర్పంచ్‌గా వార్డు మెంబర్లు సోమిరెడ్డిపల్లె సచివాలయం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంగా పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన హాజరై వార్డు మెంబర్లతో సర్పంచ్‌ను ఎన్నిక ఎంపిక చేశారు. కోరం ఎక్కువగా ఉండటంతో అందరి అభిప్రాయాలతోనే ఎంపిక చేయడం అభినందనీయం అని నూతన సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సర్పంచ్ రామయ్య అకాల మరణంతో మేయర్ పంచాయతీ కావడంతో అభివృద్ధికి కొంత జరక్కపోవడంతో అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, ఎంపీపీ వీరనారాయణ రెడ్డి, జడ్పీటీసీ రామగోవిందారెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం సోమిరెడ్డిపల్లె పంచాయతీలో 43మోటార్స్ ఉన్నాయని గ్రామ ప్రజల కు త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని, పారిశుద్ధ్యం పనులపై ప్రత్యేక దృష్టి పెడతామని, రాబోయే బ్రహ్మంగారి ఆరాధన మహోత్సవాల్లో పారిశుద్ధ్యం పై దృష్టి పెడతామన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు మాట్లాడుతూ వార్డు మెంబర్ల మెజార్టీ సభ్యులతో సర్పంచ్‌ను ఎంపిక చేయడం జరిగిందని, పంచాయతీ అభివృద్ధికి సర్పంచ్‌కు తమ సహాయ సహకారాలు అందిస్తానని ఆయన సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వార్డు సభ్యులు రాజేష్, బ్రహ్మయ్య మాట్లాడుతూ గ్రామాల వారీగా వార్డుల్లో త్రాగునీటి సమస్యలు, వీధి దీపాలపై దృష్టి పెట్టాలని, స్మశాన వాటికకు దారులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందు లకు గురౌతున్నారని, సమస్యలు పరిష్కరించేందుకు అందరూ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎంపీటీసీ సభ్యులు మనోహర్ ఆచారి, వార్డు సభ్యులు, వైసీపీ నాయకులు నాగార్జున నాయుడు, వైసీపీ నాయకులు సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హస్తి రవిశంకర్ రాజును సత్కరించిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : జాతీయ స్థాయి క్రీడా పురస్కార సందర్భంగా అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ తన ఛాంబర్ లో రైల్వేకోడూరు ఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు హస్తి రవిశంకర్ రాజుకు జాతీయ స్థాయి క్రీడా పురస్కార్ అందజేసి అన్నమయ్య జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ గౌస్ అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవిశంకర్ రాజు మాట్లాడుతూ స్పోర్ట్స్ ఆఫీసర్ గౌస్ ప్రోత్సాహించారని కొనియాడారు. వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

న్యాయవాదుల సంఘం నూతన సభ్యుల ఎన్నిక

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం అందరి సభ్యుల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రొద్దుటూరు బార్ అసోసియేషన్ సభ్యులు అబిద్ హుస్సేన్ తెలిపారు. ప్రెసిడెంట్‌గా సి.సుదర్శన రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా ఎం.లక్ష్మి ప్రసన్న, సెక్రటరీగా కె.గురప్ప(ఖాశీం), ట్రెజరర్‌గా ఎం.చంద్రశేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఎం.రమేష్‌బాబు, మహిళా సెక్రటరీగా ఎం.షెహనాజ్‌లను ఎన్నుకున్నామని ఆయన తెలిపారు. కొత్త కార్యవర్గం ఒక సంవత్సర కాలం ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాదులు దాదాపీర్, ఎం.సుధాకర్ రెడ్డి, సి.జీలానిబాష, ఎం.కొండారెడ్డి, మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

'సిద్ధం' సభ అట్టర్ ఫ్లాప్ :మాజీ ఎమ్మెల్యే వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మొట్టమొదటి ఎన్నికల సభ మేమంతా సిద్ధం సభ ప్రొద్దుటూరులో అట్టర్ ఫ్లాప్ అయిందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. గురువారం నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో వరద మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి జగన్ హాజరైన సభకు స్వచ్ఛందంగా ప్రజలు రాలేదని, సొంత జిల్లాలోనే ఇలా ఉంటే రాష్ట్రంలో పరిస్థితి ఏంటి అని అన్నారు. ఎన్నికల తర్వాత వైసీపీ కనుమరుగౌతుందని, కేవలం సొంత పనుల కోసం తప్ప ఏ రోజు రాష్ట్ర ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్లలేదని అన్నారు. రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల పాలు చేశారని విమర్శిం చారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, సంక్షే మం కోసమే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అని, మంచి వ్యక్తులమం దరం కలిశామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్ మూర్ఖత్వం వల్ల ఎవ్వరూ కలుపు కోలేదని, బాబాయిని చంపినవాళ్లను పక్కన పెట్టుకొని చంద్రబాబు మీద మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, టీడీపీ నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు, చౌటపల్లి లక్ష్మి రెడ్డి, జనసేన నాయకులు సుంకర మురళీ పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తా: పుట్టా

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలో ఉన్న పలుగురాళ్లపల్లె సొంత పంచాయతీని అభివృద్ధి కోసం కృషి చేస్తానని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ గురువారం ఆయన సొంత పంచాయతీలో పర్యటించి పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పుట్టా మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తన సొంత పంచాయతీ నుండి టీడీపీకి భారీ మెజార్టీ తేవాలని ఓటర్లను కోరారు. గ్రామానికి చెందిన ప్రభాకర్, వీరయ్య, ఎర్రంపల్లిలో కొంతమంది టీడీపీలో చేరారు. అధికార పార్టీ అభివృద్ధి చేసింది ఏమి లేదని కూటమితో టీడీపీ అధికారంలోకి వస్తుందని, పంచాయతీలో ఉన్న గ్రామాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని ప్రతి ఒక్కరూ తనను ఆదరించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మిల్లు శ్రీని వాసులు, జనసేన పార్టీ నాయకులు మల్హోత్ర, టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, నాగరాజు శర్మ, వెంకటేశ్వర్లు, రాజేశ్వర్‌రెడ్డి, దుగ్గిరెడ్డి, పూజ శివయ్యయాదవ్, ఎల్లటూరు సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కోదండ రామాలయ విగ్రహప్రతిష్ట, కళ్యాణోత్సవంలో ప్రసాద్ బాబు

విశాలాంధ్ర-రాయచోటి: చిన్న మండం మండలం దేవగుడిపల్లె గ్రామం కురవపల్లెలో గురువారం శ్రీ కోదండ రామాలయ విగ్రహప్రతిష్ట మరియు కళ్యాణోత్సవం, అన్నదానం కార్యక్రమంలో ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజలు ఆహ్వానం మేరకు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరయ్యారు. ఆయనచే ప్రతిష్టలో వేదపండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. తదుపరి ప్రసాద్ బాబు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఆలయ కమిటి మరియు గ్రామ ప్రజలు ప్రసాద్ బాబుకు ఘజమాల వేసి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లికార్జున, వెంకట రమణ, నారాయణ, రాంబాబు, శంకర ,ఆంజనేయులు, అశోక్, ఆంజనేయులు ,కిరణ్ ,వెంకటరమణ ,వెంకటపతి, పెద్దయ్య, ప్రవీణ్, పెద్దయ్య, ప్రమోద్, మహేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నం భోజనం పథకంలో నాణ్యత తగ్గిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : ప్రభుత్వం అందిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకంలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంటల్లో నాణ్యత తగ్గితే చర్యలు తప్పవని ఎంఈఓ 1 చక్రీ నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మద్దిరేవుల పంచాయితీలోని అప్పల రాజు గారి పల్లి హరిజనవాడ ప్రాథమిక పాఠశాల లో ఆయన తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు ఉదయం పూటనే రాగి జావా అందించి మధ్యా హ్నం సమయంలో ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆయన మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కి సూచించారు. ఒంటి పూట బడులు ఉదయం పూటనే విద్యార్థులు పాఠశాలకు వచ్చి ఇంటికి వెళ్లాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఇంటి వద్ద హోమ్ వర్క్ చేసుకొని ఎండలకు బయట తిరగకూడదని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా జాతర మహోత్సవం

విశాలాంధ్ర-సిద్దవటం: మండలంలోని మాధవరం 1,2,3 వార్డులో వెలసిన శ్రీ నడివీధి గంగమ్మ తల్లి జాతర మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా గురువారం పలు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు గట్టి బందోబస్తు నిర్వహించారు. గంగమ్మ జాతర సందర్భంగా సర్పంచ్ చేపూరి ఓబయ్య ఆధ్వర్యంలో అమ్మవారికి యాటలు బలిదానాలు చేశారు. గంగమ్మ అమ్మవారిని జెడ్పీ ఛైర్మన్, రాజంపేట వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు లు దర్శించుకున్నారు.

డ్రైనేజీ లేక అవస్థలు పడుతున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల కేంద్రంలోని ఎండీవో వీధిలోని అగ్రహారం సమీపంలో డ్రైనేజీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అయితే గత కొన్ని ఏళ్లగా డ్రైనేజీ నీరు రోడ్లపైకి వచ్చి తీవ్ర ఇబందులు పడుతున్నారు డ్రైనేజీ కాలువలు కట్టడానికి పంచాయితీ నిధులు మాట్లాడుకుంటూ ఉండడం గమనార్హం ఐదేళ్లుగా మండలంలో ఒక్క అభివృద్ధి పని జరగలేదని పంచాయితీ నిధులు ఏమవుతున్నట్లు సంత వేలం పాటలో లక్షల్లో ఆదాయం వస్తున్న, పన్నుల పేరుతో వసూలు చేసే మొత్తం పంచాయతీకి వచ్చే ఆదాయాన్ని ఏం చేస్తున్నారో తెలియట్లేదని మండల ప్రజలు పలుమార్లు, డ్రైనేజీ కావాలని చెప్పిన అధికారులు పట్టించుకోవడంలేదని రోడ్లపై బావుల్లాగా గుంతలు మురికి నీటితో దర్శనమిస్తున్నాయని మండల ప్రజలు వాపోతున్నారు డ్రైనేజీని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : బద్వేలు అసెంబ్లీ మరి యు కడప పార్లమెంటరీ సాధారణ ఎన్నికలలో భాగంగా పోరుమామిళ్ల మరియు బి.కోడూరు మండలాలకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నెంబర్ 2 అధికారి అయిన కాసయ్య ఉదయం 10:44 నిమిషములకు పోరుమామిళ్ల టౌన్ మెయిన్ రోడ్ లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గర టాటా సుమో కు ఎలాంటి పర్మిషన్ లేకుండా సిద్ధం సభకు సంబంధించిన జెండా సదరు సుమోకు కట్టుకొని పోతా ఉన్నందున ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు గురి అయినట్లు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి అయిన డి కాశయ్య గారు సదరు వాహనముతోటి పోరుమామిళ్ల ఎస్ఐకి ఫిర్యాదు ఇవ్వగా సదరు ఫిర్యాదు పై పోరుమామిళ్ల ఎస్ ఐ ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన క్రింద కేసు నమోదు చేయడమైనది.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో పుత్త

విశాలాంధ్ర -కమలాపురం : నగర పరిధిలోని ఇందిరమ్మ కాలనీ పుట్టం పల్లెలో తెలుగు దేశం పార్టీ శ్రేణులుబాబు గ్యారెంటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యువ పుత్తా చైతన్య రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలన్ని ఎండగడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కేవలం బాబుతో సాధ్యమని ప్రజలకి భరోసాని ఇస్తూ తెలుగుదేశం చేపట్టిన బాబు గ్యారెంటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమానికి కమలాపురం తెలుగుదేశం ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డి అన్నారు. నగరంలో పలు వార్డులలో ఇంటింటికి తిరుగుతూ మహిళలు రైతులు ప్రజలను కలిసి బాబు ప్రకటించిన మ్యానిఫెస్టోలోని పథకాలని వివరిస్తూ ప్రత్యేకించి మహాశక్తి పథకం గురించి వివరిస్తూ ముందుకు సాగారు అవినీతిని ఖండిస్తూ అభివృద్ధికి మారుపేరు తెలుగుదేశం పార్టీ అని అవినీతికి మారుపేరు వైఎస్ ఆర్సిపి అని పేర్కొన్నారు. సాయంత్రం తెలుగుదేశం జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్‌బాషా రంజాన్ మాసాని పునస్కరించుకొని ఇస్తారు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్య క్షుడు పుత్తా నరసింహారెడ్డి యువ నాయకుడు పుత్త చైతన్య రెడ్డిలు హాజరయ్యారు. అనంతరం ఇస్తారు విందులో పాల్గొని ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి. నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి జిల్లా మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి రైతు నిజగవర్గ అధ్యక్షులు చాపాడు ప్రభాకర్ రెడ్డి కాపు నియోజకవర్గం ప్రచార నాయకుడు దాది రామయ్య తెలుగు యువత అధ్యక్షుడు. పుత్తా ఎల్లారెడ్డి కంకర సుబ్బారెడ్డి నబి రెడ్డి కరీం బీసీ యాదవ్ ఎస్సీ ఉపాధ్యక్షుడు మేరియన్ ప్రసాద్ ఫక్రుద్దీన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి జగన్ ఆహ్వానించిన విధానం అద్భుతం

విలేకరుల సమావేశంలో సాయినాథ్ శర్మ, రెడ్యంవెంకటసుబ్బారెడ్డి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : ఎన్నో ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన తమను అగౌరవ పరిచి, అవమానకర రీతిలో బైటికి పంపారని సాయి నాథ్ శర్మ, రెడ్యం వెంకట సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆళ్లగడ్డ వద్ద వారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిశారు. ఆ తర్వాత కడపలోని వైఎస్సార్సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సాయినాథ్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో తెలుగుదేశం పార్టీని బ్రతికించడానికి తాము శతవిధాలుగా కృషి చేశామని, ఎన్నో కేసులు కూడా పెట్టించుకున్నా మన్నారు. ఎన్ని చేసినా తమకు అన్యాయం చేశారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబుకు నిజాయితీగా పనిచేసే వారు నచ్చరని, యాక్టింగ్ చేసే వారే నచ్చుతారన్నారు. అయన పాలనావిధానం కూడా అలాగే ఉంటుందని ఎద్దేవా చేశారు. దేశంలోని ముఖ్యమంత్రుల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహ న్‌రెడ్డి మన జిల్లా వాసి కావడం గర్వకారణమన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థుల విజయానికి శాయ శక్తులా పనిచేస్తామని తెలిపా రు. అనంతరం రెడ్యం వెంకట సుబ్బా రెడ్డి ఆహ్వా నించిన్నా మీ గురించి మంచిగా విన్నాం, మీకు న్యాయం చేస్తాం,చెప్పుడు మాటలు విని పార్టీ నుంచి బైటికి పంపే సంస్కృతి తమ పార్టీలో లేదని చెప్పారన్నారు. వైఎస్ కుటుంబానికి ప్రజల్లో ఎందుకింత అభిమానం ఉందో ఆయన్ను కలిసిన తర్వాతే అర్థమయ్యింద న్నారు. వైఎస్ కుటుంబంపై ఉన్న నమ్మకంతోనే శేషరతుగా పార్టీలో చేరానని, వైఎస్సార్సీపీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. 42 ఏళ్లపాటు తాను వైఎస్ కుటుంబంతోనే పోరాటం చేశానని, సీఎం వైఎస్ జగన్ అవన్నీ మనసులో పెట్టుకోకుండా చాలా గౌరవంగా ఆహ్వానించి అక్కున చేర్చుకున్నార న్నారు. ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి,ఎమ్మెల్యేలు రఘురామిరెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ సురేష్ బాబు లకు ధన్యవాదాలు తెలిపారు.

వైసీపీలో చేరిన సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర - కమలాపురం : తెలుగుదేశం పార్టీ నాయకుడు కాశీభట్ల సాయినాథ్ శర్మ తనయుడు మణికంఠ శర్మ లు వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన వైసిపి కండువా కప్పి గౌరవబద్ధంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆళ్లగడ్డలోని సిద్ధం సభకు హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మీ కలిసి సాయినాథ్ శర్మ మాట్లాడారు. ఈ సందర్భంగా సాయి నగర్ మీ మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. అంతకుముందే స్థానిక ఎమ్మెల్యే. పి రవి రెడ్డి సాయినాథ్ శర్మ సేవలను రాష్ట్ర ముఖ్యమంత్రి వివరించారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక తాసిల్దార్ కార్యాలయ ప్రధాన రహదారి పక్కనఅభి ట్రస్ట్ చైర్మన్ విజయ్ బాబు ఆధ్వర్యంలోచలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కమలా పురం ఎస్సైహృషికేశవరెడ్డి. హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి చలివేంద్రంలోని తాగునీటిని పంపిణీ చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రధాన రహదారి పోయే వారి కొరకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని కమలాపురం ఎస్ఐ హృషికేశవరెడ్డి అన్నారు. కమలాపురంలోని రెవిన్యూ, ఎంపీడీవో, సబ్ జైల్, పోలీస్ స్టేషన్, సచివాలయం, రిజిస్టర్ ఆఫీస్, పలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రహదారిలో పాదరక్షకుల కొరకు చలివేంద్రం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో అభి ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మీ దిశ నిర్దేశమే నా బలం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మీ దిశ నిర్దేశమే నా బలం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు. ఇడుపుల పాయలో ముఖ్యమంత్రి కలిసిన సమయంలో సిఎం ఎమ్మెల్యే ను భుజం తట్టి ప్రోత్స హించారు.త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి నిత్యం ప్రజల్లో ఉండి మనం అందించిన పథకాలపై స్థానికులలో చైతన్య తీసుకు రావాలని ఎమ్మెల్యే ని సిఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి కి కృతజ్ఞతగా ఎమ్మెల్యే రెండు చేతులు జోడించి నమస్కారం చేసి సంస్కారానికి నిదర్శనంగా నిలిశారు.

పాపుల కొరకు ప్రాణాలర్పించిన ఏసుప్రభు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మరణం వుందని తెలిసి శాంతి సహనం త్యాగం క్రీస్తు ప్రభువు కల్వరి కొండసిలువపై ప్రానార్పనం త్యాగానికి ప్రతిరూపమని మానవ జీవితం మట్టిలో కలసి పోయేవరకు దేవుని ఆత్మానుసారం జీవించడం మనిషి జీవిత పరమార్ధమని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వివిఎస్ అమీర్ బాబు అన్నారు. గురువారం జిల్లా అదికార ప్రతినిది ఆమూరిబాలదాసు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ కడపలోని రైల్వే స్టేషన్ వద్దగల ఆరోగ్య మాత ఆర్‌సిఎం చర్చ్ నందు టీడీపీ లోని హిందు ముస్లిం క్రైస్తవులతో కలిసి గుడ్ ఫ్రైడే సందర్భంగ. సర్వ శక్తి సంపన్నుడు క్రీస్తు ప్రభువు సిలువపై మరణించిన త్యాగాన్ని ఆరాధిస్తూ స్తుతులు అర్పించారు. అనంతరం అమీర్ బాబు, బాలదాసు తో కలిసి మాట్లాడుతూ సర్వం ఎరిగిన దేవుడు మరణం గ్రహించి సర్వసృష్టికి జీవిత పరమార్థం తెలిపెందుకు సిలువపై మరణించిన త్యాగదనుడు యేసు క్రీస్తు అని ప్రపంచ మానవాళికి ఆయన మరణం ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధానకార్యదర్శి సివిస్ నాసర్అలి నగర బిసిసెల్ మైనారిటీ సెల్ అద్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్ ఇమ్రాన్, ఇలియస్ ఐటీడీపీ నగర అధ్యక్షుడు వరకుమార్ , లక్ష్మయ్యాలు పాల్గొన్నారు.

ఆనందానికి, ఆరోగ్యానికి హిల్ వ్యాలి రెస్టారెంట్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అందరికీ అందుబాటులో ఆరోగ్యం ఆనందం అందించేందుకు హిల్ వ్యాలీ రెస్టారెంట్ ను సంతోష తగ్గమన్నారు. యువత ఉద్యోగాల మీద ఆధారపడ కుండా తమ సొంత కాల మీద నిలబడేందుకు స్విమ్మింగ్ ఫుల్ రెస్టారెంట్ను ఇటువంటి ప్రయత్నాలు చేయడం సింగం రంగారెడ్డి మేకల అయ్యవారు రెడ్డిలు ఎంతో సంతోషంగా తగ్గ విషయం అన్నారు. కడప నగరానికి కడప నగరానికి అతి సమీపంలో టాక్కోలి, లింగంపల్లి సర్కిల్ దగ్గర హిల్ వాలి రెస్టారెంట్ను గురువారం వారు ప్రారంభించారు.అనంతరం హిల్ వ్యాలి అధినేతలు సింగం రంగారెడ్డి మేకల అయ్యవారి రెడ్డిలు మాట్లాడుతూ మాహిల్ వ్యాలీలో మంచి రుచికరమైన బిర్యానీ, ఫాస్ట్ ఫుడ్, టిఫిన్, వంటకాలతో అలాగే టీ కాఫీ స్నాక్స్ వంటి లభించునున్నారు. అలాగే స్విమ్మింగ్ ఫుల్ పెద్దలకు పిల్లలకు సపరేటుగా కలదున్నారు. ఈ అవకాశాన్ని కడప నగర ప్రజలకు అలాగే చుట్టు గ్రామాల ప్రజలు మా హిల్ వ్యాలీ సందర్శించుదురని కోరడమైనదన్నారు. కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులుశ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

పలువురు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పలువురు వైసిపి పార్టీని వీడి రాయచోటి టిడిపి అభ్యర్థి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో గురువారం టిడిపి పార్టీలో చేరారు. పిఎన్ కాలనీ గ్రామం ఊటుపాలెం కుచెందిన కొండమర్ల రామచంద్ర కుటుంబం గొల్లపల్లి కి చెందిన కాంట్రాక్టర్ నాగరాజ ,రెడ్డి రాము లను టిడిపి కండువా కప్పి సాధర%శీ%గా రాంప్రసాద్ రెడ్డి పార్టీలోకిఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి పాలన నుండి జగన్ మోహన్ రెడ్డి పాలన వరకు కాంగ్రెస్ వైసిపిలలోనే కొనసాగామని మాకు ఎటువంటి గుర్తింపు లేదన్నారు. వైసిపి ప్రభుత్వం మమ్ములను కరివేపాకు లాగా వాడుకుని వదిలేసిందని తెలిపారు. రాంప్రసాద్ రెడ్డి గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

జిల్లాలో తీవ్ర తాగునీటి ఎద్దడి

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం- నగరంలో వారానికి ఒక్కసారి కూడా నీళ్లు అందని దుస్థితి
పన్నుల వసూలుపై ఉన్న శ్రద్ధ సౌకర్యాలపై దృష్టి సారించని కమిషనర్
తాగునీటి సమస్య పరిష్కారం చేయకపోతే ఆందోళన తప్పదు: సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : వేసవి ఆరంభం లోనే భూగర్భ జలాలు గణనీయంగా పడిపోయి త్రాగునీటి ఎద్దడితో కడప నగరంలో వారానికి ఒకసారి కూడా నీళ్లు ఇవ్వలేని దుస్థితికి తీసుకు వచ్చిన అధికారులు పాలకవర్గాలు చర్యలు తీసుకోక పోతే ఆందోళన తప్పదని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు తాము అధికారంలోకి రాగానే నీటిపారుదల ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేసి ప్రతి గ్రామానికి త్రాగునీరు అందిస్తామని, కడప నగరంలో 24 గంటలు నీళ్లు అందిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తవుతున్న వాగ్దానాలు అమలు కావడం లేదన్నారు. జిల్లాలో ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని ఇసుక మేటల కోసం దిగువకు వదిలేశారన్నారు. నిబంధనలకు పాత్ర వేసి అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికార పార్టీ నేతలు అడ్డగోలుగా ఇసుకను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని, స్థానిక ప్రజలు భూగర్భ జలాలు దెబ్బతింటాయని భవిష్యత్తులో త్రాగునీటి ఎద్దడి ఎదురవుతుందని అధికారులకు విన్నవిస్తే అడిగిన ప్రతి ఒక్కరిపై కేసులు నమోదు చేసిన వైసీపీ ప్రభుత్వం ఇసుక మాఫియాను పెంచి పోషించిందన్నారు. ఈ ఏడాది తగినంత వర్షపాతం నమోదు కాకపోవడం వల్ల కరువు వాతన పడ్డ కడప జిల్లా అరకొరగా ఉన్న నీటిని కూడా ఇసుక మాఫియా ఒత్తిళ్లకు నీటిని వృధాగా నదిలో వదిలేసా రన్నారు. ఇసుక తవ్వకాల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పడిపోతు న్నాయని, చాలా గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి మొదలైందని ప్రత్యామ్నాయ మార్గాలపై అధికారులు చర్యలు ముమ్మరం చేయాలని, కడప లాంటి నగరంలో వారానికి ఒకసారి కూడా త్రాగునీరు ఇవ్వలేని స్థితి నెలకొన్నది అన్నారు. గతంలో కోట్ల రూపాయల ఖర్చు చేసి చేపట్టిన సోమశిల బ్యాక్ వాటర్ తాగునీటి పైపులైన్ అర్ధాంతరంగా ఆగిపోయిం దని, పూర్తి చేయాల్సిన బాధ్యతనుండి ప్రస్తుత ప్రభుత్వం తప్పుకొని బ్రహ్మం సాగర్ నుండి కడపకు త్రాగునీటి పైపులైన్ అని మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టి ఓట్లు దండు కోవాలని చూస్తోందన్నారు. ప్రజల నుండి పన్నుల రూపంలో పీల్చి పిప్పి చేస్తున్న పాలకవర్గాలు ప్రజల అవసరాలు తీర్చడంలో తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తుంద న్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ఆందోళ న తప్పదని వారు హెచ్చరించారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి, సి సుబ్రమణ్యం, వి. వీరశేఖర్, కేసీబాదుల్లా పాల్గొన్నారు.

వైసీపీ మాయ మాటలను నమ్మేస్థితిలో ప్రజలు లేరు:కాంగ్రెస్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ మాయ మాటలను నమ్మే స్థితిలో ప్రజలు లేరని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పీఎండ్ నజీర్ ఆహ్మద్ తెలిపారు. గురు వారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మొన్న జరిగిన సిద్ధం సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వివేకానంద రెడ్డి హత్యపై అపద్దం చెప్పారని, సొంత మీ చెల్లెల్లు అయిన షర్మిలా, సునీతలు రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా చెప్తుంటే మీరు రాష్ట్ర ప్రజలను మళ్లీ మోసం చేస్తున్నా రని, మీరే హత్య చేసిన వారిని కాపాడు తున్నారని ప్రజలు చెబుతు న్నారని, ఆ దేవుని దయ వల్ల ఏ రోజు కైన తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు అని అన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో బీజేపీతో పొత్తుపెట్టుకొని వివిధ రకాల బిల్లులకు మద్దతు తెలిపి రాష్ట్రానికి విభజన హామీలు ఏమి సాధించారని ప్రశ్నిం చారు. కనీసం కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ కూడ స్థాపిం చలేక పోయారని, మీకు ఏ విధంగా నమ్మి ప్రజలు ఓట్లేస్తారని అన్నారు. ఈ ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి నెట్టారని అన్నారు.

కూటమి అధికారంలోకి రాగానే ప్రత్యేక బిసి రక్షణ చట్టం

- జయహో బీసీ సమావేశంలో రాయచోటి టిడిపి అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: తెలుగుదేశం , జనసేన, ఎన్డిఎ కూటమి అధికారంలోకి రాగానే బిసి ల అభ్యున్నతి కొరకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు చేస్తామని రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం సంబేపల్లి లోజయహో బిసి ఆత్మీయ సమావేశం లో పాల్గొన్నారు . గ్రామ, మండల బిసి నాయకులు మండిపల్లికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూటిడిపి బిసిల ప్రభుత్వం అని బిసి ల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు మరింత మెరుగుపరిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిసి ల రిజర్వేషన్ శాతాన్ని తగ్గించి బీసీలకు జగన్మోహన్ రెడ్డి అన్యాయం చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ బిసి ల రాజకీయ ఎదుగుదలకు ప్రత్యేక భూమిక పోషించిదన్న ఆయన బిసి ల ఆత్మగౌరవాన్ని ఎక్కడా తగ్గనివ్వం అని ఎప్పటికి వారి వెంట నిలిచి అన్నివిధాలా వారి ఎదుగుదలకు కృషిచేస్తానన్నారు. సంబేపల్లి, చిన్న మండెం మండలాలలో వ్యవసాయం పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న బిసి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ అధికారంలోకి రాగానే పెండింగ్లో ఉన్న శ్రీనివాస పురం రిజర్వాయర్, ఝరికొన పనులు పూర్తి చేయించి సాగునీరు,త్రాగునీరు అందిస్తామ న్నారు. 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న శ్రీకాంత్ రెడ్డి ఝరికొన శ్రీనివాసపురం రిజర్వాయర్ నుండి సాగు తాగునీరు అందించలేకపో యారని దుయ్యబట్టారు రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి పేరు చెప్పుకొని ఓట్లు వేయించుకోవడం చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే వ్యక్తి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అని ఏద్దేవా చేసారు. టిడిపి అధికారం లోకి రాగానే మండల బిసిలకు సింహభాగాన్ని కేటాయిస్తామన్నారు.నాలుగు పర్యాయాలు గెలిచిన స్థానిక వైసిపి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సంబేపల్లి మండల బిసిలకు ఏమిచేశారో చెప్పాలన్నారు. తెలుగుదేశం అధికారంలోకి రాగానే ప్రత్యేక బిసి రక్షణ చట్టం అమలులోకి తీసుకవచ్చి వైసిపి బానిస సంకెళ్ల నుండి బిసి లకు విముక్తి కలిగిస్తానన్నారు. అనునిత్యం కార్యకర్తలకు, అభిమానులకు అండగా ఎప్పుడూ ఉంటానని పార్టీ గెలుపు కోసం కట్టపడ్డ ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని తెలిపారు.ఈ సమావేశం లో కుప్పం పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, బాలయ్య గారి పల్లి సర్పంచ్ విశ్వనాథ నాయుడు,మాజీ సర్పంచులు ప్రభాకర్ నాయుడు నాగేశ్వర్ నాయుడు శశిధర్ రెడ్డి మండల నాయకుల దుద్యాల రవీంద్రారెడ్డి, దుద్యాల విష్ణువర్ధన్ రెడ్డి,, , వేణుగోపాల్ నాయుడు, మట్టి శ్రీనివాసులు నాయుడు తెలుగు యువత హరి యాదవ్, బీదం రమేష్ యాదవ్ అదవి కంపల్లి ఎంపీ టీసీ రామరాజు తదితరులుపాల్గొన్నారు.

ప్రొద్దుటూరుకు, రాయలసీమకు జగన్ ప్రభుత్వం చేసిందేవి లేదు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరుకు, రాయలసీమకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిందేవి లేదని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగన్‌మోహన్ రెడ్డి 2019 ఎలక్షన్ మీటింగ్ సంధర్భంగా పుట్టపర్తి సర్కిల్‌లో ప్రొద్దుటూరును జిల్లా చేస్తామని ప్రకటించారని, పాల ఫ్యాక్టరీని, మెడికల్ కాలేజిని నిర్మిస్తామని హామీ ఇచ్చారని, కానీ జగన్ ప్రొద్దుటూరుకు వచ్చి ప్రస్తావన లేకపోవడం దారుణం అన్నారు. కడప జిల్లాకు సంబంధించిన రాజోలు రిజర్వాయర్ గాని, ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావన గాని లేదని, కేవలం రాజకీయం కోసం వచ్చినట్లు మాట్లాడారని అన్నారు. రాయలసీమ వ్యాప్తంగా బస్సు యాత్ర చేస్తున్న జగన్ రాయలసీమకు సంబంధించిన ప్రాజెక్టులు, ఫ్యాక్టరీల గురించి ఊసే లేదని, అభ్యర్థులను గెలిపించండి అని చెప్పడమే తప్ప రాయలసీమ అభివృద్ధి కార్యక్రమాలకు ఎటువంటి హామీలు ఇవ్వడం లేదని ఆయన తెలిపారు.

ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మే 13నజరిగే సార్వత్రిక ఎన్నికల్లోప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సంబేపల్లి ఎస్సై పి రామకృష్ణ గురువారం తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో పటిష్ట బందోబస్తు నిర్వహించి శాంతియుత వాతావరణాన్ని కలిగిస్తామన్నారు. ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర బలగాలతో దేవపట్లలో మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజలకు ఓటు హక్కువినియోగంపై అవగాహన కల్పించారు. ఓటరు అధైర్యపడవలసిన పనిలేదని శాంతి యుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.

శక్తి వనరులను ఆదా చేయటం ప్రతి ఒక్కరి బాధ్యత

విద్యార్థి దశ నుండే విద్యుత్ పొదుపు నేర్చుకోవాలి హెచ్.ఎం.సావిత్రి

విశాలాంధ్ర-పీలేరు : పి.వి.సి. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఆధ్వర్యంలో ఎనర్జీ క్లబ్ లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం. సావిత్రి విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థి దశ నుండి శక్తివనరులను పొదు పుగా వాడా లని, ఐదు నక్షత్రాల విద్యుత్ ఉపకరణాలను వినియోగించాలన్నారు. పాఠశాలలో, ఇంట్లో చిన్న చిన్న ఉపాయాలతో ప్రతినెల కొన్ని యూనిట్ల విద్యుత్తును పొదుపు విధంగా అలవాటు చేసుకోవాలన్నారు. శక్తి వనరుల పరిరక్షణ - విద్యార్థుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. విద్యుత్ పొదుపును ప్రతిబింబించే చిత్రలేఖన పోటీ లను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తర్వాత విద్యుత్ పొదుపుని తెలిపే అవగాహనా పోస్టర్లను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణప్ప, వసుమతి, భాస్కర్ నాయక్, సుజాత, కల్పలత, నాగరాజ, రవీంద్రారెడ్డి మరియువిద్యార్థులుపాల్గొన్నారు.(28 పీలేరు 2)

కాంగ్రెస్ టికెట్ల కోసం పోటాపోటీ..అధిష్ఠానం వద్ద ప్రదర్శనల జోరు

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వచ్చేనా..

షర్మిలమ్మ రాకతో కాంగ్రెస్ పార్టీలో జోరు

విశాలాంధ్ర -గుర్రంకొండ : రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ నవ్యాంధ్ర ప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా తెలుగు ప్రజలను కాంగ్రెస్ పార్టీ చీల్చడంతో అప్పటినుంచి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ లో కూడా రాణి పరిస్థితి నెలకొంది. మంచి మహామహులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కేంద్రస్థాయిలలో అత్యున్నతమైన పదవులు అలంకరించి నేడు పదవుల కోసం తమ ఆస్తుల కాపాడుకొనుటకు బిజెపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు అయితే కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలలో మేము ఉన్నాము అంటూ నేడు పోటీ చేయుటకు సామాన్య ప్రజలే నాయకులుగా మారిన దృశ్యాలు అన్నమయ్య జిల్లాలో కనబడుతున్నాయి. అయితే షర్మిలమ్మ ఆంధ్రప్రదేశ్ పార్టీ పగ్గాలు చేపట్టడంతో మరోమారు ఆంధ్రప్రదేశ్ లు కాంగ్రెస్ టికెట్ల కోసం జోరు పెరగడం పార్టీకి పూర్వ వైభవం వస్తుందని. దృఢనమ్మకంతో నియోజకవర్గ స్థాయి నుంచి నాలుగు నుంచి 6 మంది నాయకులు పోటాపోటీ పడమే దీనికి నిదర్శనం. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం లో తంబాలపల్లి నియోజకవర్గం నుంచి. కలిచర్ల మస్తాన్ రెడ్డి, ఎం ఎన్ చంద్రశేఖర్ రెడ్డి, పీలేరు నియోజకవర్గ నుంచి మహబూబ్ బాషా సుధాకర్ రెడ్డి, రాయచోటి నియోజకవర్గ నుంచి అల్లా బకాష్ ఎస్ఎండి భాష, రైల్వే కోడూర్ నియోజకవర్గ గోసాల దేవి పృధ్వి, రాజంపేట నుంచి ప్రతాప్ రెడ్డి పూల భాస్కర్, పుంగనూరు నియోజకవర్గ నుంచి మురళి యాదవ్, సింగం రామకృష్ణారెడ్డి, మదనపల్లి నియోజకవర్గం నుంచి రెడ్డి భాష రామచంద్ర, పార్టీ అధిష్ఠానం తమకంటూ తమకే కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్చార్జిలుగా కేటాయిస్తారని. ఇప్పటికే ప్రజలలో ప్రచారాలు నిర్వహిస్తున్నారు . తంబాలపల్లి కలిచర్ల మస్తాన్ రెడ్డి ఇప్పటికే కాంగ్రెస్ వాహనం కూడా ఏర్పాటు చేసుకున్నారు గతంలో ఇతను సర్పంచ్ గా కలిచర్ల ప్రభాకర్ రెడ్డి అనుచరుడుగా వ్యవహరించాడు మదనపల్లి రెడ్డి భాష ప్రచార జోరును ప్రారంభించారు. అలాగే రాయచోటి అల్లా బకాష్ ప్రచార ఊపులో మునిగిపోయారు. ఇలాగా గతంలో పదవులు అనుభవించి లక్షల కోట్ల ఆస్తిని సంపాదించుకుని కాంగ్రెస్ పార్టీని వీడిన వారికి బుద్ధి చెప్పడమే తమ ఏకైక లక్షణం అని కంకణం కట్టుకొని. ప్రజలలో కాంగ్రెస్ పార్టీ యొక్క మేనిఫెస్టో లోని ప్రత్యేక హోదా ,రుణమాఫీ ,ఉచిత బస్సు, రవాణా ఇలాంటి పథకాలతో ముందుకు వెళ్లడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఇటు టిడిపి కానీ అటు వైసిపి ఓట్ల చీల్చే అవకాశం ఎంతైనా ఉందని మేధావుల సైతం చెబుతున్నారు. వీరికి తోడు ఇండియా కూటమిలోని సిపిఐ, సిపిఎం , పార్టీల బలం చేం"డంతో మరింత ఆంధ్రప్రదేశ్ లు బలపడే అవకాశాలు మెరుగ్గా కనబడుతున్నాయి ఇప్పటికే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచారాలు మొదలుపెట్టడంతో కర్ణాటక రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఉప ముఖ్యమంత్రి శివకుమార్ కూడా రారున్నారని విశ్వసనీయ సమాచారం.

వైసిపిని ఒడిద్దాం-రాష్ట్రాన్ని కాపాడుకుందాం -టీడీపీ

విశాలాంధ్ర-పీలేరు:గత అయిదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో దోపిడీలు, అరాచకాలు, భూకబ్జాలతో పాటు ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల కుభిలో పడేసిందని పీలేరు టీడీపీ నాయకులురాష్ట్ర బిసి కార్య దర్శి,పురం రామ్మూర్తి,ప్రముఖ నేత కొత్తపల్లి శ్రీనాద్ రెడ్డి,మాజీ మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి సురేంద్రలు పేర్కొన్నారు.తిరుపతి రోడ్డులోని టీడీపీ కార్యాలయంలో నల్లారి కిశోర్‌కుమార్ ఆదేశాలతో వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అప్పుల పాలైన రాష్ట్రాన్ని ఆదుకోవడం కోసం, రాష్ట్ర ప్రయోజనాలకోసమే టీడీపీ బిజెపి జనసేన కూటమి అన్నారు. దివాళా తీసిన రాష్ట్రాన్ని జలసత్వాలు అందించాలనే లక్ష్యంతోనే మూడుపార్టీలు కూటమిగా ఏర్పడ్డాయని అన్నారు. గడచిన ఐదేళ్లలో నిత్యావసరాలు, విద్యుత్ ఛార్జీలు,ఆర్టీసీ ఛార్జీలు విపరీతంగా పెంచి బాదుడే బాదుడు అంటూ ప్రజల నడ్డి విరిచిన జగన్మోహన్ రెడ్డికు వచ్చే ఎన్నికల్లో గద్దె దింపడానికి జనం సిద్ధంగా ఉన్నారని అన్నారు.పేదవాడికి కడుపు నిండా అన్నం పెట్టే అన్నా క్యాంటీన్ లు మూసేయడం, తెలుగు దేశంపార్టీ ప్రవేశ పెట్టిన పండుగ కానుకలతో పాటు ఎన్నోసంక్షేమ పథకాలు రద్దుచేయడం జగన్మోహన్ రెడ్డి కు తగదని అన్నారు.ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీవిభజన తరువాత రాష్ట్ర సమస్యలపై దృష్టి పెట్టి, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నోసార్లు త్రాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించి దన్నారు. ఐదేళ్లలో తెలుగుదేశం పార్టీ సాగునీటి రం గానికి 698 వేల కోట్ల రూపా యలు ఖర్చు చేసిం దని, నీటి లభ్యత ఉంటేనే పరిశ్రమలు అభివృద్ధి చెందడం పెట్టుబడులు పెట్టడం జరుగుతుందన్నారు.టీడీపీ, బిజెపి, జనసేన అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజ లను ఆదుకుంటామన్నారు. అన్నా క్యాంటీన్ లతోపాటు రద్దు చేసిన పథకాలు పున రుద్దరిస్తామన్నారు..

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి కార్య దర్శి,పురం రామ్మూర్తి,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు యల్లెల రెడ్డెప్పరెడ్డి,ప్రముఖ నేత కొత్తపల్లి శ్రీనాద్ రెడ్డి,మాజీ మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి సురేంద్ర,శివా రెడ్డి, షామియానా జయన్న, గాండ్ల విజయ్ కుమార్, రమాదేవి, హనీఫ్, కేజీన్ రెడ్డిబాష, ఖాదర్ బాష,పురుషోత్తం రెడ్డి,కప్పరం చంద్రయ్య,ఖాదర్ ముదుపుల వేముల భాస్కర,బండ్లవంక మల్లికార్జున,అంజి, షరీఫ్, కృష్ణయ్య, మహబూబ్ షరీఫ్,శేఖర్ అబ్బవరం సురేష్, రెడ్డిముని, అబ్బవరం శ్రీనివాసులు, బాబు,శివ,వెంకట రమణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత

న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా తొల్లి వెంకటరమణ రెడ్డి

విశాలాంధ్ర-మదనపపల్లె రూరల్ : న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మదనపల్లె న్యాయవాదుల సంఘం అధ్యక్షులు తొల్లి వెంకటరమణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మదనపల్లె కోర్టు ఆవరణలోని న్యాయవాదుల సంఘం భవనంలో న్యాయవాదుల సంఘం ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికలలో అధ్యక్షులుగా తొల్లి వెంకట రమణ రెడ్డి అధిక మెజారిటీతో గెలుపొందారు. వైస్ ప్రెసిడెంట్ గా కాలం రఘుపతి, జనరల్ సెక్రెటరీగా భయ్యారెడ్డి, జాయింట్ సెక్రటరీ సురేష్ బాబు, లైబ్రరీ సెక్రెటరీ ప్రసాద్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ వేణు గోపాల్, లేడీ రిప్రజెంటేటివ్ సుజాత ఎన్నికయ్యారు. ఈసి మెంబర్లుగా మేడా లక్ష్మీకాంత్, శైలజ, కరీ ముల్లా, సయ్యద్ కరీముల్లా, పర్వేజ్ అహమ్మద్, సోమశేఖర్, శివశంకర్, మంజునాథ్, యశ్వంత్ క్రిష్ణ ఎన్నుకున్నారు. న ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు తొల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామి ఇచ్చారు. మహిళ న్యాయవాదుల భవనం పూర్తి చేస్తామని ప్రకటించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను గట్టిగా వ్యతిరేకిస్తామని ప్రకటించారు.

ప్రజాగళం సభకు నామమాత్రపు స్పందన

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ఘాటు వ్యాఖ్యలు

విశాలాంధ్ర-మదనపపల్లె రూరల్ :ప్రజాగళం చంద్రబాబు సభకు నామ మాత్రపు స్పందన వచ్చిందని వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ ఎద్దేవా చేశారు.గురువారం స్థానిక సొసైటీ కాలనీలో వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏతో కలసి ఉండటం వలన ముస్లిం మైనార్టీలు సమావేశానికి దూరంగా ఉన్నారన్నారు. ఎన్.ఆర్.సి.ఏ ఏలపై ముస్లిం మైనార్టీలను మభ్యపెట్టాలని చూడడం వల్లనే వారు సభకు దూరంగా ఉన్నారని పేర్కొన్నారు. మైనార్టీలు నమ్మే పరిస్థితి లేదనడానికి ప్రజాగళం సభే నిదర్శన మన్నారు.దీనిపై పార్టీ అధినేత కూడ అసంతృప్తిని వ్యక్తం చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు.వైకాపా ఏమి అభివృద్ధి చేసిందో తెలుసుకోవాలంటే ప్రజాక్షేత్రంలో ప్రజలను అడిగితే వాళ్లే చెబుతారన్నారు.జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రాగానే సచివాలయ వ్యవస్థ ద్వారా నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు.కరోనా సమయంలో ఉంటే ప్రతిపక్ష నేత పొరుగు రాష్ట్రంలో ఉంటే వాలంటీర్ల ద్వారా ప్రతి కుటుంబానికి అభయం ఇచ్చిన ఘనత జగనన్నదేనన్నారు.ఇప్పటికే మదనపల్లెకు మెడికల్ కళాశాల మరియు బిటి యూనివర్సిటీని తీసుకువచ్చి గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎంపీ మిథున్ రెడ్డికె ఉందన్నారు.ఏపిఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాంతోపాటు వైకాపా నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జింకా వెంకటా చలపతి,నూర్ అజాం,వైకాపా కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

శక్తి మేధస్సు రక్షణకు అయోడైజ్డ్ ఉప్పునే వాడుదాం :రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు : అయోడైజ్ ఉప్పును వాడి ఆరోగ్యంగా జీవించే హక్కును కాపాడుకుందాం, అని తలుపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం జాండ్ల గ్రామంలో రమేష్ రెడ్డి, సిబ్బందితో కలిసి "అయోడిన్ ఉప్పు - ఆవశ్యకత" అంశంపై గ్రామ ప్రజలకు గర్భిణీస్త్రీలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ వివరిస్తూ మేలైన శారీరక, మానసిక ఆరోగ్యం, సరైన పెరుగుదల, చురుకుతనం, ఉత్సాహం మంచి జ్ఞాపకశక్తి కి, ప్రతి ఒక్కరు అయోడైజ్డ్ ఉప్పునే వాడాలని, సాధారణ నాసిరకం ఉప్పును వాడుటవల్ల గర్భస్రావాలు, మృత శిశువుల జననం, గొంతువాపు, చెవుడు మూగతనం, బుద్ధి మాంద్యం, మొదలగు నష్టాలు వుంటాయని,కావున ప్రతి గృహములో నవ్వుతున్న సూర్యుడి బొమ్మ కలిగిన ప్యాకెట్ లోని అయోడైజ్డ్ ఉప్పునే ప్రతి ఒక్కరు ఉపయోగించి తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలి డాక్టర్ రమేష్ రెడ్డి పిలుపు నిచ్చారు.కార్యక్రమములో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, పర్యవేక్షకులు కుసుమ,ఏ యన్ యం పామున్నిసా, వెంకట రత్నం,యం యల్ హెచ్ పి/ సిహెచ్ ఓ లావణ్యడి ఇ ఓ నాగసుధ ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మిట్స్ కళాశాలలో జాతీయస్థాయి టెక్నికల్ సింపోసియం

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మీట్స్ సెక్యూరిటీ విభాగము జాతీయ స్థాయిలో టెక్నికల్ సింపోసియం ను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సయెద్ షాహిద్ మునీర్ పాషా, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, జె పి మోర్గాన్ చేస్ కో, బెంగళూరు పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ దేశానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని ఆయన అన్నారు. కంప్యూటర్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో దిన దినాభివృద్ధి చెందుతున్నదని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయని ఆయన అన్నారు. ముఖ్యం గా సైబర్ సెక్యూరిటీ లో మెరుగైన అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. మనం అందరం ముఖ్యంగా ఎదురుకుంటున్న సమస్య సైబర్ నేరగాళ్లు వేర్వేరు విధానాల్లో ప్రజల దగ్గర నుంచి డబ్బులు కాజేస్తున్నారు. దీనికి మనం ఎంత జాగ్రత్తగా ఉన్న సైబర్ నేరగాళు వేర్వేరు విధానాల్లో మోసం చేస్తూనే ఉన్నారు. కావున ఇది ఒక్క రోజులు పరిష్కారం అయ్యేది కాదని విషయాన్ని గ్రహించాలని ఆయన అన్నారు. కావున విద్యార్థులు మరింత ఆలోచనలతో నూతన పరిశోధనలు చేయాలనీ ఆయన అన్నారు. కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎంపి, ఎమ్మెల్యే ను గెలిపించాలని విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : త్వరలో జరగబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రాజంపేట పార్లమెంట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి రైల్వేకోడూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ను గెలిపించాలని గురువారం కోడూరు అరుంధతివాడ 97 వ బూత్ పరిధిలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు.నేను సిద్ధం నా బూత్ సిద్ధం కార్యక్రమం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు అధ్వర్యంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి పర్యవేక్షణలో ప్రచారం చేపట్టారు. సిఎం ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాలకు సంబంధించిన కరపత్రాలను తీసుకుని ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి కరపత్రాలను పంచిపెట్టి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.కోడూరు ప్రసాద్,గిరి, విజయ్, శ్రేష్ట సనుమూరి ఇంద్రమ్మ, మేక సిద్దమ్మ, వైసిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

టీడీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మండలం ఎస్.యర్రబల్లే పంచాయతీ సుంకులగారిపల్లె గ్రామానికి చెందిన అంబటి వెంకట శివారెడ్డి, అంబటి శివశంకర్ రెడ్డి, శంకర్ రెడ్డి, లక్ష్మి రెడ్డి, జయరామిరెడ్డి, పాలెం రెడ్డి చిన్నపరెడ్డి, పాలెం రెడ్డి నాగేందర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి తదితర వారి అనుచర వర్గం సుమారు 50 కుటుంబాల వారు మైదుకూరు నియోజకవర్గం ఎన్డిఏ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరడం జరిగినది.ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నాకు మద్దతు తెలిపి, నా గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పడం చాలా సంతోషం. నా గెలుపు కోసం కృషి చేసే వారందరినీ నేను ఎప్పుడు మర్చిపోను అని మీకు నేను ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భీమయ్య, మల్లికార్జున యాదవ్, రామచంద్ర నాయుడు, సర్పంచ్ నారాయణ, కిషోర్, సుబ్బరాయుడు, శివ నాగమోహన్,జయరామ్ తదితర తెదేపా నేతలు పాల్గొన్నారు.

వైసీపీలో పలువురి చేరిక



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజద్ బాష సమక్షంలో సుమారు 50 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. గురువారం కడప నగరంలోని సమక్షంలో సుమారు 50 కుటుంబాలు టీడీపీ నుండి వైఎస్ఆర్ సీపీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా వారికి అంజద్ బాష పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో సంక్షేమాలు వెల్లువ వల్ల ప్రజలు జగన్మోహన్ రెడ్డి పరిపాలన పై నమ్మకంతో మా పార్టీలో చేరుతున్నారని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఐ కె కన్స్ట్రక్షన్ ఎండి. అఫ్జల్ అలీ ఖాన్ , రవి, శేఖర్, సుబ్బయ్య ,ఆది , మస్తాన్,బాంబే, అమీర్, నారాయణ వారి మిత్ర బృందం ఇతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ ఇలియాజ్, అన్సర్, గయాజ్, బాబు భాయ్, ఫయాజ్, కార్పొరేటర్లు మొహమ్మద్ షఫీ, అజ్మతుల్లా, నాయకులు తోటా కృష్ణ రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

కౌన్సిలర్ మయాన ఆసిఫ్ అలీఖాన్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మున్సిపాలిటీ 30వార్డ్ కౌన్సిలర్, సీనియర్ మైనారిటీ నాయకులు మయాన ఆసిఫ్ అలీఖాన్ గుండెపోటుతో మరణించారు. విషయం తెలిసి ఆయన భౌతికకాయాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు గారు సందర్శించి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు.

బీజేపీ నాయకుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - కమలాపురం : నియోజకవర్గం చింతకొమ్మదిన్నె మండలంలోని ఊటుకూరు గ్రామంలో బీజేపీ నాయకుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహ రెడ్డి,యువ నాయకులు పుత్తా చైతన్య రెడ్డి లు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాలు నష్టపోయాయి అన్నారు ఒక్కమైనటట్టు మన మందరం కలిసి కట్టుగా పని చేసి గెలిచి ప్రజలకు మంచి చేయాలన్నారు. అందరం కలిసి కట్టుగా పనిచేసి అభ్యర్థి ని గెలిపించుకొని కమలా పురం అభివృద్ధి లో అందరం కృషి చేద్దామని తెలిపారు అంతకుముందే బిజెపి మండల నాయకులు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు శశి భూషణ్ రెడ్డి పాలెం సురేష్ కుమార్ రెడ్డి లుమాట్లాడుతూ కమలాపురం గెలుపుకోసం కృషి చేస్తామని ఎన్డీయే కూటమి అందరం కలిసి గెలిపిస్తామని తెలిపారు..సర్వాయగర్ ప్రాజెక్టు వచ్చే నీళ్లు మామా అల్లుళ్లే దోచుకుంటున్నారని రైతులకు ఎలాంటి ఉపయోగము లేదన్నారు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ చంద్రమోహన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ చంద్ర రాంప్రసాద్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు మండలంలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలే టీడీపీకి కంచుకోట

(మొదటి పేజీ తరువాయి) ప్రవేశ పెట్టిన ఎన్నో పథకాలు సంక్షేమం అన్న పదానికి భాష్యం చెప్పాయి. ఆ పథకాలు దేశ రాజకీయాలకు ఒక ప్రామాణికంగా, దిక్సూచిగా మారాయి. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ప్రవేశ పెట్టడం అప్పట్లో ఒక చరిత్ర. ఆ పథకం దేశవ్యాప్తంగా ఆహారభద్రత చట్టం రూపకల్పనకు దారితీసింది. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ లు, పేదలకు జనతా వస్త్రాలు, పక్కా గృహాలు, తెలుగు గ్రామీణ క్రాంతి పథం వంటి పథకాలు, వివిధ రకాల పేర్లతో నేటికీ చలామణి అవుతూనే వున్నాయి. అనంతరం పార్టీ సారథ్య బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు పార్టీని మరో స్థాయికి తీసుకెళ్లారు. అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల స్వారీ మాదిరి పరుగులు పెట్టించారు. ఎప్పటికప్పుడు అందివస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పాలనకు జోడించి గుడ్ గవర్నెన్స్ కు రూపకల్పన చేసి ప్రపంచమంతా తెలుగునేల వైపు తలతిప్పి చూసేలా చేశారు. ఐటి విప్లవాన్ని సృష్టించారు. యువతను ఉద్యోగాల కోసం వెంపర్లాడే స్థితి నుంచి ఉద్యోగాలు ఇచ్చే స్థాయి పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దారు. నేడు ప్రపంచంలో అగ్రగాములుగా గుర్తింపు పొందిన దేశాల ఆర్థిక వ్యవస్థల్లో తెలుగు పారిశ్రామిక వేత్తలు కీలక భూమిక పోషిస్తున్నారంటే అందుకు చంద్రబాబు దూరదృష్టితో చేపట్టిన నిర్ణయాలే కారణం.తెలుగుదేశం పార్టీ వెనుకబడిన వర్గాలకు రాజకీయాధికారం భాగస్వామ్యం కల్పించింది. తెలంగాణ లో పటేల్, పట్వారీ వ్యవస్థల రద్దు తో వెనుకబడిన వర్గాలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్నాయి.అయితే గత 42 సంవత్సరాలుగా రాజకీయ ఒడిదుడుకులు, వత్తిళ్లు, ప్రలోభాలు, బెదిరింపులు కు లొంగకుండా ఒకే పార్టీ లో రాజకీయ ప్రస్థానం సాగిస్తున్న నాయకులు టిడిపిలో పదుల సంఖ్యలో వున్నారు. ఈ అరుదైన ఘనత మరే ఇతర ప్రాంతీయ పార్టీలోనూ కానరాదు.అంతేగాక క్షేత్ర స్థాయిలోనూ నాలుగు దశాబ్దాలుగా ఏ విధమైన పదవులు ఆశించకుండా పార్టీ పతాకం మోస్తున్న కార్యకర్తలు తెలుగునేల నలుచెరగులా వున్నారు. కుల, మత, వయో,లింగ భేదాలకు అతీతంగా వున్న కార్యకర్తల శ్రేణి టిడిపికి రక్షాకవచంగా వుంది. టిడిపికి చంద్రబాబు వంటి నాయకుడు తరగని ఆస్తి. చంద్రబాబు నాయకత్వంలో సుశిక్షితుడైన సైనికుని తరహాలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పార్టీ శ్రేణులలో పోరాట స్ఫూర్తి నింపుతున్నారు. ఈ విధంగా తెలుగుజాతి చరిత్రపై చెరగని పచ్చబొట్టు లా తెలుగుదేశం పార్టీ నిలిచింది. నేడు నాలుగు దశాబ్దాల ప్రస్థానాన్ని విజయవంతంగా ముగించుకొని 42 వ ఏట అడుగు పెట్టింది. ఇదే సంవత్సరం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు రావటం విశేషం. ఈ సందర్భంలో మరో నాలుగు దశాబ్దాల పాటు పార్టీని తిరుగులేని శక్తిలా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

..పకడ్బందీగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి) పర్మిషన్ లెటర్ వాహనానికి అతికించాలన్నారు. ఎన్నికల కమిషన్ ఎప్పటికప్పుడు జారీ చేసే నిబంధనలను చక్కగా అవగాహన చేసుకుని నిర్దేశిత సమయంలోనే పనులు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధుల ఫోటోలను తొలగించాలని, రాజకీయ నేతల విగ్రహాలను కప్పి ఉంచాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎంసిసి వైలేషన్స్ జరిగినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామస్థాయిలో రాజకీయ పార్టీలకు సంబంధించి బ్యానర్లు పెక్సీలు కటౌట్స్ ఉంటే తొలగించాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు స్థలాలలో హోర్డింగులు ఉండకూడదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు,అంగన్వాడీ, ఆశ వర్కర్లు ఆర్పీలు, వాలంటీర్లు రాజకీయ పార్టీ నాయకుల వెంట ర్యాలీలలో,ప్రచార కార్యక్రమాలలో పాల్గొనకుండా చూడాలని,ఎవ్వరైనా పాల్గొంటే వారిని వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతినెల 1వ తేదీన వాలంటీర్ల ద్వారా పంపిణీ చేసే పెన్షన్ల కార్యక్రమం యథావిధిగా కొనసాగాలన్నారు.

వాలంటీర్లు ఎం సి సి నిబంధనలు పాటిస్తూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరగాలన్నారు. పెన్షన్ల పంపిణీలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. తహసీల్దార్లు తరచూ చెక్పోస్టులు విజిట్ చేస్తూ ఉండాలన్నారు ముఖ్యంగా కర్ణాటక బార్డర్ పోలీస్ చెక్ పోస్ట్ లను విజిట్ చేసి లిక్కర్ సరఫరా కాకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మోడల్ కోడ్ అమల్లో ఉన్నందున ఎలక్షన్ రిలేటెడ్ అంశాలన్నీ పక్కాగా పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్ వో లు,తదితరులు పాల్గొన్నారు.

నేడు టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - సుండుపల్లె : నేడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కల్లే రెడ్డప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని నేటి ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయానికి నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు చేరుకోవాలని పిలుపునిచ్చారు.

సోదరభావానికి ప్రతీక ..

(మొదటి పేజీ తరువాయి) కఠినమైన ఉపవాస దీక్ష చేపడతారని, ఉపవాస దీక్ష ముగిసే సమయంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తారన్నారు. ఈ క్రమంలో బీడీ కాలనీ మక్కా మసీదు వారి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు.సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే ఈదుల్ ఫితర్ (రంజాన్) ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అందువల్ల మైనార్టీ సోదరులు ఈ మాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారన్నారు.అలాగే ముస్లిం సోదరులందరూ ఎంతో నిష్ఠగా ఉపవాసం ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ అల్లా మన్ననలు పొందాలన్నారు. ప్రతి ఒక్కరూ పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ పవిత్రతను గుర్తించి అల్లా అనుసరించిన మార్గంలో నడవాలన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా కడప జిల్లా ప్రజలందరికీ ఉప మంత్రివర్యులు పవిత్ర రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు నారపురెడ్డి సుబ్బారెడ్డి, నాయకులు అల్లా బకాష్, ఆర్పి రమణ, శ్రీనివాసులు యాదవ్, కార్పొరేటర్లు మొహమ్మద్ షఫీ, అజ్మతుల్లా, నాయకులు గని, బాల కొండయ్య, తోట కృష్ణ, రామ్మోహన్ రెడ్డి, మొహిద్దీన్ సాహెబ్, అబ్దుల్లా, మౌలా, హజరత్ నూరుల్లా, పాల్గొన్నారు.

వీరభద్రుని హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-రాయచోటి: శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు పర్మినెంట్ హుండీలు పహణి కార్యక్రమం 30.12.2023 వ తేది నుండి 28.03.2024 వరకు అనగా 88 రోజులకు గాను రూ.2604609/- లు మరియు అన్నదానం హుండీ నందు రూ.147970/-లు మొత్తం స్టేటబ్యాంకు అన్నదానం అకౌంట్లు నందు జమ చేశారు. మొత్తం హుండీ ఆదాయం రూ.27,52,579/- లు ఆదాయం వచ్చినది. వచ్చిన హుండీ మొత్తము రూ.2604609/- లు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు నందు ఫిక్సుడు డిపాజిటను వేయడమైనది. బంగారు 029 గ్రాములు, 900 మిల్లి గ్రాములు , వెండి 3కేజీల 364 గ్రాములు. వచ్చినది. ఈ హుండీ కౌంటింగ్ కార్యక్రమం దేవదాయ తనిఖీ అధికారి జనార్ధన్ గారి పర్యవేక్షణలో జరిగినది. ఈ కౌంటింగ్ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో డి.వి.రమణారెడ్డి, పాలకమండలి సభ్యులు మరియు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

హామీలు ఎగ్గొట్టి సిద్ధం సభలా: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇచ్చిన హామీలు ఎగ్గొట్టి సిద్ధం సభలు ఏర్పాటు చేయడం సిగ్గుచేటు అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాస్ రెడ్డి, కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డిలు అన్నారు. గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో 85 శాతం హామీలను ఎగొట్టి మళ్ళీ ప్రజలను మాయమాటలతో మోసం చేయడానికి సిద్ధం అంటూ ప్రజల ముందుకు వస్తున్నాడు అన్నారు. ప్రజలు జగన్ మాయమాటలను నమ్మే పరిస్థితి లేరన్నారు. ఎన్నికల ముందు మద్యనిషేధం చేసి ఓట్లు అడుగుతామన్న జగన్ హామీ ఏమైంది. నాసిరకం మద్యంతో ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నాడని అన్నా రు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తానని నిరుద్యోగులను మోసం చేసాడు... మెగా డిఎస్సీని దగా డిఎస్సీగా మార్చాడన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచా డన్నారు.. ధరలు, పన్నులు, చార్జీల మోతతో ఒక్కో కుటుం బం పై 8లక్షల భారం మోపాడు అన్నారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణాలను పూర్తి చేస్తానని మోసం చేసాడన్నరు.. ఇలా జగన్ ఇచ్చిన అనేక హామీలు అమలు చేయడంలో విఫలమయ్యాడన్నరు. ఎన్నికల నేప థ్యంలో జగన్ ప్రజలను మళ్ళీ మాయమాటల తో మోసం చేసి అధికారం లోకి వచ్చేందుకు సిద్ధమయ్యా డన్నరు. ఇచ్చిన హామీలను 85శాతం అమలు చేయడంలో విఫలమైన జగన్ ను ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

4వ రోజుకు చేరిన భాగవత పఠనం

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం వేల్పుల గ్రామంలో పులివెందుల భాగవత సమాజం ఆధ్వర్యంలో చేపట్టిన భాగవత పఠనం గురువారానికి నాల్గోరోజుకు చేరింది. మీడియా కో ఆర్డినేటరు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ లోక కల్యాణం కోసం భాగవత సమాజం ఆధ్వర్యంలో భాగవత పఠనం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్మాతిక భావాలు అలవరచుకోవాలన్నదే భాగవత సమాజం ఉద్దేశమన్నారు. ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు నిర్వహించడం వల్ల సకాలంలో వర్షాలు వస్తాయని, పాడి పంటల ద్వారా అభివృద్ధి చెందుతారన్నారు. సగటు మనిషికి ఆయురారోగ్యాలు లభిస్తాయన్నారు. అలాగే ఆపదల తొలగిపోయి సకల శుభాలు కలగాలన్నదే భాగవత పఠనం లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ భాగవత పఠనం కార్యక్రమానికి విచ్చేసి మోక్షం పొందాలని ఆయన కోరారు. నేడు ధ్యాన శిక్షణా తరగతులు: సింహాద్రిపురం పంచాయితీ పరిధిలో వెలసిన శ్రీలక్ష్మివేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం భగవద్గీత ధ్యాన శిక్షణా తరగతులను ఏర్పాటు చేయనున్నట్లు శిక్షకులు చిర్రాజుపల్లి పవన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి నిర్ణీత సమయం కంటే 10నిముషాలు ముందుగా రావాలని ఆయన విద్యార్థులను కోరారు.

ఆది అభ్యర్థిత్వంపై మిఠాయిలు పంపిణీ



విశాలాంధ్ర-యర్రగుంట్ల : మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డిని పార్టీ అధిష్ఠానం జమ్మలమడుగు అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థిగా ప్రకటించడంతో కూటమిలోని పలువురు మిఠాయిలు పంచిపెట్టారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో గురువారం వీరు పలువురికి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లెకు చెందిన గంగాధర్‌రెడ్డి, కోడూరు గ్రామానికి చెందిన శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు కుచ్చుటోపి పెట్టిన మోడీ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాహుల్ గాంధీని 2024 లో ప్రధానమంత్రిని చేద్దాం.... యువతకు న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం.... యువతకు న్యాయం పథకం కింద సంవత్సరానికి లక్ష రూపాయలు స్టైపెండు... కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు... గత 10 సంవత్సరములలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ 20 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి వాటిని ఇవ్వకపోగా యువత నుండి 12 కోట్ల ఉద్యోగాలు లాగేసుకున్నార న్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గుండ్లకుంట శ్రీరాములు గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ నరేంద్ర మోడీ గడిచిన 10 సంవత్సరాలలో ప్రతి విషయాన్ని వక్రీకరిం చడం, దృష్టి మరలిచడం, దారి మళ్లించడం విధానాల ద్వారా పరిపాలన కొనసాగిస్తున్నారని తీవ్రంగా విమర్శిం చారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ మరియు మానవ అభివృద్ధి సంస్థ ఉపాధి నివేదిక-2024 ప్రకారం భారత దేశంలో నిరుద్యోగం భయంకరమైన పరిస్థితుల్లో ఉందన్నా రు. కానీ మోడీ ప్రభుత్వపు ముఖ్య ఆర్థిక సలహాదారు చెబుతున్న మాటలు ప్రకారం ప్రభుత్వం అన్ని సాంఘిక, ఆర్థిక, నిరుద్యోగం వంటి సమస్యలను పరిష్కరిం చలేదన్నారు... అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం 83% నిరుద్యోగ యువకులు ఉన్నారన్నారు. కేవలం 17.5% గ్రామీణ యువత ఇతర పనుల్లో ఉన్నారన్నారు. 2012లో పారిశ్రామిక, తయారీ రంగాలలో 26% శ్రామిక శక్తి ఉండేదన్నారు. యువత ఆర్థిక కలపాలల్లో పాల్గొనే చొరవ 2012లో 42 శాతం ఉండగా అది 2022 కు 37% గా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ మేరకు కేంద్ర ప్రభుత్వం పోస్టులలో 30 లక్షల ఖాళీ పోస్టులను భర్తీ చేస్తుందన్నారు. అదేవిధంగా డిగ్రీ, డిప్లొమా వాళ్లకు అప్రెంటిస్ హక్కు కల్పిస్తూ సంవత్సరానికి ఒక లక్ష రూపాయలు స్టైపెండు గా ఇస్తుందన్నారు. కాబట్టి విజ్ఞులు, యువత, మహిళలందరూ 2024 జరుగు సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఇండియా కూటమిని గెలిపించాలని, రాహుల్ గాంధీని ప్రధాని చేయడం వల్ల దేశంలో ఉన్న అన్ని సమస్యలతో పాటు నిరుద్యోగ సమస్యను పరిష్కరించి దేశాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్తుందని గుండ్లకుంట శ్రీరాములు ఈ సందర్భంగా తెలియజేశారు.

సమస్యలపై సీఎం జగన్‌కు వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎన్నికల ప్రచారంలో భాగంగా బస్సుయాత్ర ద్వారా ఎర్రగుంట్లకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేసినట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లు వెంకట మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్న సిమెంటు పరిశ్రమల్లో అనేక మంది కాంట్రాక్టు కార్మికులుగా ఏళ్ల తరబడి పని చేస్తున్నారని వారిని రెగ్యులర్ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరానన్నారు. అలాగే నిరుద్యోగ యువతకు ఇక్కడి పరిశ్రమల్లో ఉపాధి కల్పించా లని విన్నవించానన్నారు. సిమెంటు పరిశ్రమల ద్వారా వెలువడే కాలుష్యంతో సమీప గ్రామాల ప్రజలు ప్రాణాంత కర వ్యాధుల బారిన పడుతున్నారని వివరించానన్నారు. తమరు స్వయంగా పరిశీలించి సమీప గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలని కోరినట్లు మోహన్‌రెడ్డి వివరించారు. అలాగే మండల వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయని అవి శిథిలావస్థకు చేరిన విష యాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి పలు దఫాలు తెచ్చినప్పటికీ ప్రయోజనం లేదని ఆ వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత రోడ్లు పూర్తిగా దెబ్బతిని కంపచెట్లు అలుముకొని ఉన్నాయని దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు వివరించాన న్నారు. అలాగే చెరువులు, కుంటలు కంపచెట్లతో నిండి ఉన్నాయని దీంతో వర్షాకాలం వర్షపునీరు నిల్వ ఉండేందు కు వీలు లేకుండా ఉందని వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరానన్నారు. పలు ప్రజా సమస్యలు ఉన్న కారణంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లలేని పరిస్థితి ఉందని ఈ వినతిపత్రాన్ని స్వయంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరానన్నారు.

టిడిపి, వైసిపి, బిజెపిలను చిత్తుచిత్తుగా ఓడించాలి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, వైసిపి, బిజెపిలను చిత్తుచిత్తుగా ఓడించాలని పీసీసీ మీడియా చైర్మన్ తులసి రెడ్డి పిలుపునిచ్చారు. వేంపల్లెలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ఆ మూడు పార్టీలు తీరని ద్రోహంచేశాయన్నారు. వాస్తంగా బిజెపి, టిడిపి, వైసిపిలకు ఓటు అడిగే హక్కు కూడా లేదన్నారు. విభజన సందర్భంగా అప్పటి యుపిఏ ప్రభుత్వం రూపొందించిన అంశాలను పదేళ్ల అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం ఒక్కగానొక్కటి నెరవేర్చలేదన్నారు. విభజన అనంతరం అధికారం చేపట్టిన టిడిపి ఆ తర్వాత 2019లో అధికారం చేపట్టిన వైసీపీ రెండు ప్రభుత్వాలు కూడా విభజన అంశాల గురించి ప్రస్తావించలేదన్నారు. ఈ రెండు పార్టీలకు జనసేనపార్టీ తోడైందన్నారు. ఈ మూడు పార్టీలు ప్రధాని చేతిలో కీలుబొమ్మలుగా మారాయని ధ్వజమెత్తారు. టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల వల్ల విసిగి వేసారిన పేదలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారన్నారు. ఈ క్రమంల రాష్ట్ర ప్రజలందరూ కాంగ్రెస్ వైపు దృష్టి కేంద్రీక రించారన్నారు. ఆంధ్రప్రదేశ్ అప్పులమయమైం దన్నారు. జగన్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై రైతులు ఆగ్రహిస్తున్నారు, ఉద్యోగ, ఉపాధ్యాయులు మండిపడుతు న్నారు, మహిళలు శాపనార్థాలు పెడుతున్నారు. కార్మికులు, కర్షకులు కన్నెర్ర చేస్తున్నారు, విద్యార్థులు అసహనం వ్యక్తంచేస్తున్నారు. నిరుద్యోగులు నిరశతో రగిలిపోతున్నారు. యువత మండి పడుతోంది. వ్యవసాయ కూలీలు మార్పు కోరుకుంటు న్నారన్నారు. ఇలా అన్ని వర్గాల ప్రజలు జగన్ పాలనపై విరుచు కుపడు తున్నారన్నారు. 2019 ఎన్నికలకు ముందు టన్నుల కొద్దీ హామీలిచ్చిన అధికారం చేపట్టిన తర్వాత వాటిని విస్మరిం చారన్నారు. మద్యపాన నిషేధం అమలు చేస్తామన్నారు, ఏటా జనవరి ఒకటో తేదీన జాబ్ కేలండును విడుదల చేస్తామన్నారు. అక్కచెల్లెమ్మలను ఆదుకుంటామన్నా రు. కానీ ఇందులో ఏ ఒక్కటి అమలు చేయలేదని జగన్ తీరుపై తులసిరెడ్డి ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి రాగానే ఇందిరమ్మ అభయం పథకం అమలు చేస్తామన్నారు. ఈ పథకం ప్రకారం ప్రతి పేద నిరుపేద కుటుంబానికి నెలకు రూ.5వేలు చొప్పున ఆర్థికసాయం అందిస్తారన్నారు. జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు కలిపినా ఇందిరమ్మ అభయం పథకంకు సరి రావన్నారు. తెలుగు దేశం సూపర్ సిక్స్ ఇందిరమ్మ అభయం పథకం ముందు బలాదూర్ అన్నారు. ఈ పథకం అమలు కావాలంటే కాంగ్రెస్ అధికారం లోకి రావాలన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి రావాలి అంటే హస్తం గుర్తుకు వచ్చే ఎన్నికల్లో ఓటేయాలని ఆయన అభ్యర్థించారు.

కేంద్ర సాయుధ బలగాలతో పోలీసుల కవాతు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు రాజంపేట డిఎస్పి విఎన్ కె చైతన్య అద్వర్యంలో గురువారం ఉదయం పట్టణంలో అర్బన్ సిఐ టి.బాబు పర్యవేక్షణలో పోలీసులు కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు స్థానికులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు తామున్నామని భరోసా ఇస్తూ కవాతు నిర్వహించామన్నారు. ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడరాదన్నారు. పోలింగ్ బూత్ ల వద్ద అక్రమాలకు పాల్పడితే వీపు విమానం మోత మోగుద్దన్నారు. ఓటింగ్ రోజున కొత్త వ్యక్తులు సంచరించినా, దొంగ ఓట్లు వేయడానికి ప్రయత్నించినా వెంటనే పోలీసులకు రహస్య సమాచారం అందించి సహకరించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. హెడ్ కానిస్టేబుల్ కాటమయ్య, పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు కవాతులో పాల్గొన్నారు.

బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా సింగమాల నరసింహారావు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ఏపీ బార్ కౌన్సిల్ ఉత్తర్వుల మేరకు నియమ నిబంధనల ను అనుసరించి రైల్వేకోడూ రు బార్ కౌన్సిల్ ఎన్నికలు గురువారం జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో జరిగాయి. ప్రధాన ఎన్నికల అధికారిగా ప్రముఖ న్యాయవాది సిద్దిలింగం మధుసూధన్ రావు వ్యవహరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను జరిపించారు. రైల్వేకోడూరు బార్ కౌన్సిల్ అధ్యక్షులుగా సింగమాల నరసింహారావు, జనరల్ సెక్రటరీగా తోట చంద్రమోహన్, జాయింట్ సెక్రటరీలుగా కొండూరు గజపతిరాజు, పులేల రమేష్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గెలుపొందిన వారికి న్యాయవాదులు అందరూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బార్ కౌన్సిల్ అధ్యక్షులు సింగమాల నరసింహారావు మాట్లాడుతూ బార్ కౌన్సిల్ నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేస్తామన్నారు. న్యాయవాదులందరికీ అందుగా అందుబాటులో ఉంటూ సమన్వయంతో పనిచేసి న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.